## విలేకరులు కావలెను

**పెన్ సత్తా తెలుగు దినపత్రిక**

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు..

PEN SATTA Telugu Daily





సంపుటి : 3 | సంచిక : 316 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | బుధవారం 8 ఏప్రిల్ 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool




# 31 సంస్థలు..
# రూ.39,436 కోట్లు



- ఎస్ఐపీబీ సమావేశంలో పెట్టుబడులకు ఆమోదం
- పునరుత్పాదక విద్యుత్ పూర్తిగా వినియోగించాలి
- ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసేలా ట్రాన్స్‌మిషన్ లైన్లు
- వ్యవసాయ, ఆక్వా వ్యర్థాలతో ఉప ఉత్పత్తులు సృష్టించాలి
- ఎలక్ట్రానిక్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలి: సీఎం చంద్రబాబు


రాష్ట్రంలో ఉత్పత్తయ్యే సౌరవిద్యుత్‌ను పూర్తిగా వినియోగించుకోవడంపై దృష్టి సారించాలని సీఎం చంద్రబాబు అధికారులకు నిర్దేశించారు. రాయలసీమ జిల్లాల్లో భారీ ఎత్తున పునరుత్పాదక ప్రాజెక్టుల ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు. సచివాలయంలో మంగళవారం రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) 16వ సమావేశం నిర్వహించారు. ఇందులో 31 సంస్థలకు సంబంధించి రూ.39,436.84 కోట్ల పెట్టుబడులను ఆమోదించారు. ఈ సమావేశంలో సీఎం మాట్లాడారు. 'పునరుత్పాదక రంగంలో పెట్టుబడుల ఆకర్షణకు అవకాశం ఉంది. వాటి నుంచి వచ్చే విద్యుత్‌ను ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసేలా ట్రాన్స్‌మిషన్ లైన్లు ఏర్పాటు చేయాలి. ప్రస్తుతం రాజస్థాన్‌లో సౌర విద్యుత్ ఉత్పత్తి జరుగుతున్నా పూర్తి స్థాయిలో వినియోగించుకోలేకపోతున్నారు. ఇలాంటి పరిస్థితి మనకు ఎదురుకాకుండా ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించాలి. ఎలక్ట్రానిక్స్ రంగంలో కన్స్యూమర్ ఉత్పత్తుల తయారీలో రాష్ట్రం కీలకంగా మారాలి. శ్రీసిటీ, కొప్పర్తి, అనంతపురాల్లో ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటయ్యేలా చూడాలి. వ్యవసాయం, ఉద్యాన, ఆక్వాకల్చర్ రంగాల్లో వస్తున్న వ్యర్థాలను సద్వినియోగం చేసుకునేలా ప్రాజెక్టులను ఆహ్వానించాలి. ఈ రంగాల్లో కాలుష్య కారకాలు లేకుండా ఇథనాల్ తరహా ఉప ఉత్పత్తులు వచ్చేలా చూడాలి. దీనిపై అధ్యయనానికి కేంద్ర సహకారం తీసుకోవాలి' అని సీఎం సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 325 గిగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉందని అధికారులు వివరించారు. ఆ విద్యుత్‌ను రాష్ట్ర, కేంద్ర గ్రిడ్‌లకు అనుసంధానించేలా చూడాలని మంత్రి లోకేశ్ సూచించారు.

**భద్రతపై ప్రామాణిక విధానాలు:** రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటుకానున్న పరిశ్రమల్లో ఆధునిక భద్రతా ప్రమాణాలు ఉండేలా చూడాలని సీఎం సూచించారు. 'ఫార్మా, ఉక్కు, గ్రీన్ ఎనర్జీ వంటి ప్రాజెక్టులు రాష్ట్రానికి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో ఉత్పన్నమయ్యే ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేలా భద్రతా ప్రమాణాలు నిర్దేశించాలి. ప్రత్యేక ప్రామాణిక నిర్వహణ విధానాలను (ఎస్‌వోపీ) రూపొందించాలి. ఇటీవల రాష్ట్రంలో బాణసంచా తయారీ యూనిట్లు, పాల డెయిరీలో జరిగిన ఘటనల నేపథ్యంలో నిబంధనల ఉల్లంఘనలకు అవకాశం లేకుండా ప్రామాణిక విధానాలు ఉండాలి. వీటిని పాటించే విషయంలో రాజీ ఉండకూడదు' అని స్పష్టం చేశారు. అమరావతి క్వాంటమ్ టవర్స్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులకు సీఎం సూచించారు. 'ఎస్ఐపీబీలో ఆమోదించిన ప్రాజెక్టులు, విశాఖ భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాలు అమల్లోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలి. ఎంఎస్ఎంఈ పార్కుల్లో పారిశ్రామిక యూనిట్ల ఏర్పాటు వేగంగా జరిగేలా

వివరాలు 2లో..

# బెంగాల్‌పై కన్నేస్తే.. పాక్ ముక్కలే

- పాక్ రక్షణ మంత్రి ఖవాజా వ్యాఖ్యలకు కౌంటర్
- రెచ్చగొట్టే ప్రకటనలపై మండిపడ్డ రాజ్‌నాథ్ సింగ్



పాకిస్థాన్‌కు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. బెంగాల్‌పై కన్నేస్తే ఈసారి పాక్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలియాలంటూ హెచ్చరికలు చేశారు. భవిష్యత్తులో భారత్ ఏమైనా దాడులకు పాల్పడితే.. కోల్‌కతానూ లక్ష్యంగా చేసుకుంటామని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల కవ్వింపులకు పాల్పడ్డారు.

వివరాలు 2లో..

# రాబోయే 48 గంటలు గడపదాటొద్దు

**ఇరాన్‌లోని భారత పౌరులకు కేంద్రం ఎమర్జెన్సీ అలర్ట్**

- ట్రంప్ హెచ్చరికతో టెహ్రాన్‌లో ఉత్కంఠ
- ఎక్కడివారు అక్కడే ఉండాలని ఎంబసీ ఆదేశం

# ఇరాన్ అంతం ఖాయం




- ఇష్టం లేకపోయినా చర్యలు తప్పడం లేదు
- హార్ముజ్‌ను తెరవకపోతే విధ్వంసం తప్పదు
- మరోమారు ఘాటుగా హెచ్చరించిన ట్రంప్

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు చేశారు. ఇరాన్ నాగరికత మొత్తం నేటి రాత్రితో అంతమైపోతుందని అన్నారు. దానిని మళ్లీ ఎప్పటికీ పునరుద్ధరించలేరని 'ట్రూత్ సోషల్' వేదికగా పోస్టు పెట్టారు. ఇరాన్‌లో 47 ఏళ్లుగా ఉన్న అవినీతి, అరాచక పాలన అంతం కానుందని.. ప్రపంచ చరిత్రలో ఈ రాత్రి ఓ మైలురాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు.

2

# రెడ్ లైన్స్ దాటొద్దు



- అమెరికాకు తలుపులు మూసేసిన ఇరాన్
- తమ ఇంధన వనరులపై దాడి చేస్తే బాబ్-అల్-మండేబ్ మూసేస్తామని హెచ్చరిక

2

# ప్రవర్తన మారకపోతే ఇబ్బంది పడతావు..
## ఎమ్మెల్యేకి సీఎం క్లాస్



శ్రీకాకుళం జిల్లా పాతపట్నం తెదేపా ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు ముఖ్యమంత్రి చంద్రబాబు గట్టిగా క్లాస్ తీసుకున్నారు. శ్రీకాకుళం జిల్లా ప్రజాప్రతినిధులతో ముఖ్యమంత్రి మంగళవారం ఉండవల్లిలోని నివాసంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గోవిందరావును ఉద్దేశించి.. "నీ వ్యవహారశైలిపై చాలా ఫిర్యాదులు వస్తున్నాయి. పాతపట్నం మొదటి నుంచీ తెదేపాకి బలమైన నియోజకవర్గం. అక్కడ వైకాపా ఇన్‌ఛార్జి కూడా బలంగా లేరు. నీ ప్రవర్తన వల్ల పార్టీకి నష్టం జరిగే పరిస్థితి కనిపిస్తోంది. ప్రవర్తన, మాటతీరు మార్చుకోకపోతే ఇబ్బంది పడతావు.

వివరాలు 2లో..



# వచ్చే మూడ్రోజులు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు

వివరాలు 2లో..

# అగ్నిమాపక శాఖను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

- రూ.33 కోట్లతో అత్యాధునిక వాహనాలు, బోట్లు, పరికరాలు
- జెండా ఊపి ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు



ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక, విపత్తు స్పందన శాఖను దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పొరుగు రాష్ట్రాల్లో విపత్తులు సంభవించినప్పుడు వారికి సాయం చేసిన చరిత్ర ఏపీకి ఉందని గుర్తుచేశారు. అగ్నిమాపక శాఖ ఆధునికీకరణ కోసం కేటాయించిన 15వ ఆర్థికసంఘం నిధుల్లోంచి రూ.33.25 కోట్లతో కొనుగోలు చేసిన అత్యాధునిక వాహనాలు, బోట్లు, ఇతర రక్షణ పరికరాలను

వివరాలు 2లో..

# నీరు ఎక్కడుంటే అక్కడే అభివృద్ధి

- జల సంరక్షణకు కట్టుబడి సాగుదాం
- ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు కృషి చేద్దాం
- ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్



'నీరు ఎక్కడ ఉంటే అక్కడ అభివృద్ధి ఉంటుంది. ప్రజల జీవన స్థితిగతులు మెరుగవడానికి గోదావరి, కృష్ణా, పెన్నా, వంశధార వంటి నదులే ఆధారం. నీటి వనరులను కాపాడుకోవాల్సిన పెద్ద సవాల్ మన ముందు ఉంది. క్రమంగా తగ్గుతున్న భూగర్భ జలాలను కాపాడుకోవాలి. దీనిపై ప్రతి ఒక్కరిలో చైతన్యం తీసుకురావాలి' అని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పిలుపునిచ్చారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు 'గ్రామీణ తాగునీటి సరఫరా

వివరాలు 2లో..

# నీరు ఎక్కడుంటే అక్కడే అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

వ్యవస్థలో జలవనరుల స్థిరత్వం'పై కృష్ణా జిల్లా కానూరులో మంగళవారం నిర్వహించిన ఒక రోజు కార్యశాలను ఆయన ప్రారంభించి, ప్రసంగించారు.

**ఏజెన్సీలో వాటర్ షెడ్లు పునరుద్ధరిస్తాం**

'ఏజెన్సీ, గిరి శిఖర ప్రాంతాల్లో వేసవిలో నీటి సమస్య తీర్చేందుకు వాటర్ షెడ్లు పునరుద్ధరించే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకుని నీటి కొరత తీర్చేందుకు, సంరక్షణ చర్యలకు యంత్రాంగాన్ని సిద్ధం చేస్తున్నాం.ఇందులో ప్రజాభాగస్వామ్యం అవసరం.

'జలమే జీవం..జీవమే జల సంరక్షణకు మూలం' అన్న చైతన్యం అందరిలో రావాలి. ప్రజలు ఇళ్లలో వాడే నీటిని తిరిగి భూమిలోకి పంపే చర్యల నుంచి వాగులు, వంకలు, నదుల ద్వారా వృథాగా సముద్రంలోకి వెళ్లే నీటిని కాపాడుకునే చైతన్యం కలగాలి.

'నీటిని కాపాడుకోకుంటే భవిష్యత్తు తరాలకు అన్యాయం చేసినట్లే. ప్రతి ఇంటికీ నీరు అందించాలన్న ఆశయానికి చాలా అవరోధాలు ఉన్నాయి. ప్రధానంగా ఉపరితల నీటి లభ్యత లేకపోవడం, భూగర్భ జలాలు అడుగంటిపోవడం వంటి సమస్యలున్నాయి. ఉన్న నీరు సైతం కలుషితమవుతోంది' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

**నీటి పునర్వినియోగం ప్రధానం**

'రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన '100 రోజుల నీటి వినియోగ డ్రైవ్' ఏప్రిల్6 నుంచి జులై 14 వరకు జరుగుతుంది. ఇందులో భూగర్భ జలాల పెంపుదల, నీటి వృథాను అడ్డుకోవడం, నీటిని పునర్వినియోగించుకునేలా ప్రజల్లో అవగాహన తీసుకురావడం, వర్షపు నీటిని ఒడిసిపట్టడం తదితర చర్యలు తీసుకుంటాం. జీవితాన్ని ప్రకృతిని సమతుల్యం చేసుకుంటేనే భవిష్యత్తు'.

'ప్రతి కుటుంబానికి తాగునీరు అందించాలన్న ఆశయంతో ప్రధాని మోదీ తీసుకొచ్చిన జల్ జీవన్ మిషన్ ఆశయాన్ని ముందుకు తీసుకువెళతాం. సీఎం చంద్రబాబునాయుడు మార్గ నిర్దేశంలో నీటి పొదుపు చర్యలు తీసుకుంటాం' అని పవన్ కల్యాణ్ తెలిపారు.

కార్యశాలలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ డా.పి కృష్ణయ్య, ఏపీ ఎస్ఐఆర్డీ కమిషనర్ ముత్యాలరాజు, అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 31 సంస్థలు.. రూ.39,436 కోట్లు

-మొదటిపేజీ తరువాయి

చర్యలు చేపట్టాలి. రాష్ట్రంలో ఏర్పాటవుతున్న ప్రాజెక్టులు, పెట్టుబడులు, ఉపాధి వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపరచాలి' అని సూచించారు.

పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు. చిత్రంలో మంత్రులు, అధికారులు

**1.11 లక్షల మందికి ఉపాధి**

రాష్ట్రంలో ఇంధన, ఐటీ, ఫుడ్‌ప్రాసెసింగ్, పర్యాటక, పరిశ్రమలు, వాణిజ్య శాఖల పరిధిలో రూ.39,436.84 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు 31 సంస్థలకు అనుమతిస్తూ ప్రభుత్వం ఈ సమావేశంలో నిర్ణయం తీసుకుంది. వాటి ద్వారా 1,11,278 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొంది. సమావేశంలో మంత్రులు అచ్చెన్నాయుడు, పి.నారాయణ, కందుల దుర్గేష్, అనగాని సత్యప్రసాద్, టీజీ భరత్, గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్దన్‌రెడ్డి, వాసంశెట్టి సుభాష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ పాల్గొన్నారు.

**22 నెలల్లో రూ.20.74 లక్షల కోట్లు**

ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదించిన పెట్టుబడులతో కలిపి రాష్ట్రంలో గత 22 నెలల్లో 264 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపినట్లు ప్రభుత్వం పేర్కొంది. 'వాటిద్వారా రూ.9.36 లక్షల కోట్ల పెట్టుబడులు.. 9.60 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. విశాఖ భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న 538 ఒప్పందాల ద్వారా రూ.11.38 లక్షల కోట్ల పెట్టుబడులు.. 13.95 లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. మొత్తంగా 802 ప్రాజెక్టుల ద్వారా రూ.20.74 లక్షల కోట్ల పెట్టుబడులు.. 23.55 లక్షల మందికి ఉపాధి లభించనుంది' అని తెలిపింది.

# రాబోయే 48 గంటలు గడపదాటొద్దు

ఢిల్లీ: ఈ రాత్రి తాము చేయబోయే దాడులతో ఓ నాగరికత ముగిసిపోతుందని, ఈ రాత్రి ప్రపంచ చరిత్రలో కీలక ఘట్టంగా నిలిచిపోతుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ కు తీవ్ర హెచ్చరిక జారీ చేయడం పట్ల భారత కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇరాన్లో నివసిస్తున్న భారత పౌరుల భద్రతపై కేంద్ర ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో టెహ్రాన్లోని భారత రాయబార కార్యా లయం అత్యవసర హెచ్చరికలను జారీ చేసింది. రాబోయే 48 గంటల పాటు భారతీ-యులందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడివారు అక్కడే ఇళ్లకు పరిమితం కావాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన డెడ్లైన్ సమీపిస్తుండటంతో ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. ఈ హెచ్చరికలను భారతీయులందరూ తక్షణం పాటించాలని ప్రభుత్వం కోరింది. రాయబార కార్యాలయం జారీ చేసిన సలహాలో పలు కీలకమైన సూచనలు ఉన్నాయి.

"తదుపరి 48 గంటల పాటు మీరు ఎక్కడ ఉన్నారో అక్కడే ఉండండి. అనవసరంగా బయటకు రావద్దు. ముఖ్యంగా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, సైనిక స్థావరాలు, ప్రభుత్వ కార్యాలయాలు వంటి సున్నితమైన ప్రాంతాలకు పూర్తిగా దూరంగా ఉండాలి. బహుళ అంతస్తుల భవనాల్లో నివసించే వారు పై అంతస్తుల్లో ఉండవద్దు" అని స్పష్టం చేసింది. అత్యవసరంగా రహదారి ప్రయాణాలు చేయాల్సి వస్తే, తప్పనిసరిగా రాయబార కార్యాలయ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించింది. ఇప్పటికే ఎంబసీ ఏర్పాటు చేసిన వసతి గృహాలు, హోటళ్లలో ఉన్నవారు తమ గదులను విడిచి బయటకు వెళ్లవద్దని, అధికారులతో నిరంతరం టచ్ ఉండాలని కోరింది. హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవాలని లేదా ఒప్పందానికి రావాలని, లేనిపక్షంలో ఏప్రిల్ 7-8 తేదీల్లోగా ఇరాన్లోని విద్యుత్ ప్లాంట్లు, వంతెనలపై తీవ్ర దాడులు తప్పవని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ రాత్రికి ఇరాన్ జాతి మొత్తం తుడిచి పెట్టుకుపోతుందని కూడా ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. ఈ క్రమంలోనే భారత ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టింది. ఆరాన్లో ఉన్న విద్యార్థులు, వ్యాపారులు, యాత్రికులు సహా భారతీయులందరి భద్రతకే తమ ప్రథమ ప్రాధాన్యత అని ప్రభుత్వం స్పష్టం చేసింది. అత్యవసర సహాయం కోసం రాయబార కార్యాలయం 24 గంటలూ పనిచేసేలా ప్రత్యేక మొబైల్ నంబర్లను (o989128109115, o989128109102, o989128109109, o989932179359) ??? కి తెచ్చింది. అలాగే ఏశీఅం ˉవప్టఙీఖుఅఏఎవం,స్త్రశీజఱఅ ఈ-మెయిల్ ద్వారా కూడా సంప్ర దించవచ్చని తెలిపింది. పరిస్థితి వేగంగా మారే అవకాశం ఉన్నందున, పౌరులందరూ . అధికారిక ప్రకటనలను నిరంతరం గమనిస్తూ ఉండాలని విజ్ఞప్తి చేసింది.

# వచ్చే మూడ్రోజులు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు

# పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం

హైదరాబాద్, ఏప్రిల్ 7: తెలుగు రాష్ట్రాల్లో వచ్చే మూడు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తాజా వివరాల ప్రకారం.. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్లోని పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది.

ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర ప్రాంతాల్లో మేఘావృత వాతావరణంతో పాటు ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. ఇక తెలంగాణలోనూ పలు జిల్లాల్లో వర్షాలు పడనున్నాయి. భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉండగా, సూర్యపేట, వరంగల్, జనగామ, సిద్దిపేట జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడే సూచనలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉరుములు, మెరుపులు ఉ న్న సమయంలో బహిరంగ ప్రదేశాల్లో తిరగకూడదని సూచించారు. రైతులు, ప్రయాణికులు సైతం వాతావరణ పరిస్థితులను గమనించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు, పిడుగులు తాటి చెట్లు, విద్యుత్ స్తంభాల మీద ఎకువగా పడుతుంటాయి. కాబట్టి వర్షం పడుతున్న సమయంలో విద్యుత్ తీగల కింద, ట్రాన్స్ ఫార్మర్ సమీపంలో ఉండకూడదు, ఒక్కోసారి పిడుగు వద్ద ప్రదేశంలోనే

మ రోసారి పడే అవకాశం ఉంటుంది. కాబట్టి ఆ ప్రాంతానికి వెళ్లకూడదు. వర్ష సూచన ఉన్నప్పుడు గొడుగులపై ఇనుప బోర్డులు, కెమెరాలు, సెల్ఫోన్లు దగ్గర ఉంచుకోక పోవడం చాలా మంచిది. పశువులను గుడిసెలు, కొట్టాలు, షెడ్లలో కట్టివేయాలి. చెట్ల కింద ఉంచొద్దు. ఉరుములు, మెరుపులతో వర్షం పడినప్పుడు రైతులు పొలాల వద్ద ఉండకూడదు.

# అగ్నిమాపక శాఖను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

-మొదటిపేజీ తరువాయి

మంగళవారం రాజధాని అమరావతిలోని పరేడ్ మైదానంలో జరిగిన కార్యక్రమంలో జెండా ఊపి ప్రారంభించారు. సీఎం మాట్లాడుతూ.. 'ప్రజల ప్రాణాలు కాపాడటానికి ప్రథమ ప్రాధాన్యమివ్వాలి. రాజధాని అమరావతితో పాటు ప్రధాన నగరాల్లో అత్యంత ఎత్తైన భవనాల (హైరైజ్) నిర్మాణం జరుగుతోంది. వాటికనుగుణంగా అగ్నిమాపక శాఖ ఆధునిక పరికరాలు సమకూర్చుకోవాలి. కేంద్రప్రభుత్వ పథకాలు, రాష్ట్ర ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకుని శాఖను బలోపేతం చేయాలి' అని అన్నారు. కార్యక్రమంలో హోం మంత్రి అనిత, తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్, హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ పి.వెంకటరమణ పాల్గొన్నారు.

**రూ.252.93 కోట్లతో ఆధునికీకరణ**

15వ ఆర్థికసంఘం నిధులు రూ.252.93 కోట్లతో ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక శాఖ ఆధునికీకరణ చర్యలు చేపట్టారు. అందులో భాగంగా తొలిదశలో రూ.33.25 కోట్లతో 25 అధునాతన అగ్నిమాపక శకటాలు, 40 క్విక్ రెస్పాన్స్ ఫైర్ ఫైటింగ్ వాహనాలు, 50 ఇన్‌ఫ్లేటబుల్ రబ్బర్ బోట్లు, 30 బీఏ సెట్ కంప్రెసర్లు కొనుగోలు చేశారు. వీటిని జిల్లాలకు కేటాయిస్తారు.

**ఆకర్షణగా ఎత్తయిన టర్న్‌టేబుల్ ల్యాడర్**

అత్యంత ఎత్తైన భవనాల్లో అగ్నిప్రమాదాలు సంభవిస్తే వాటిని ఆర్పేందుకు అమరావతిలో 54 మీటర్ల ఎత్తైన టర్న్‌టేబుల్ ల్యాడర్ ఉంది. దాంతో జాతీయజెండా, అగ్నిమాపక శాఖ పతకాన్ని ఏర్పాటుచేసి మూడు రంగుల బెలూన్లు ఎగరేసిన దృశ్యం అందర్నీ ఆకట్టుకుంది.

## ఇరాన్ నాగరికత అంతమైపోవడం ఖాయం

వాషింగ్టన్, ఏప్రిల్ 7: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి ఇరాన్ కు తీవ్ర హెచ్చరికలు చేశారు. ఇరాన్ నాగరికత మొత్తం నేటి రాత్రితో అంతమైపోతుందని అన్నారు. దానిని మళ్లీ ఎప్పటికీ పునరుద్ధరించలేరని 'ట్రూత్ సోషల్' వేదికగా పోస్టు పెట్టారు. ఇరాన్లో 47 ఏళ్లుగా ఉన్న అవినీతి, అరాచక పాలన అంతం కానుందని.. ప్రపంచ చరిత్రలో ఈ రాత్రి ఓ మైలురాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. న్నారు. ఆ దేశాన్ని తుడిచిపెట్టడం నిజానికి తనకు ఇష్టం లేదని.. కానీ ఆ విధంగా చేయక తప్పట్లేదని పేర్కొన్నారు. అయితే, ఇరాన్లో కొత్త, తెలివైన నాయకత్వం వచ్చిందని, దాని వల్ల అద్భుతాలు జరిగే అవకాశం కూడా ఉందన్నారు. మరికొన్ని గంటల్లో ఇరాన్ హర్మూజ్ను తెరవకపోతే ఆ దేశంలోని ఇరాన్లో వంతెనలు, విద్యుత్ కేంద్రాలను లక్ష్యం చేసుకుంటామని సోమవారం ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ అమెరికా ప్రతిపాదనలను ఇరాన్ తిరస్కరించడంతో.. ట్రంప్ తాజాగా మరోసారి హెచ్చరికలు చేశారు. ఇరాన్లోనిపౌర, మౌలిక సదుపాయాలపై దాడులు చేస్తే.. అంతర్జాతీయ నేరంగా పరిగణిస్తామని ఐక్యరాజ్య సమితి చీఫ్ ఆంటోనియో గుటెరస్ హెచ్చరించినప్పటికీ అమెరికా దాడులు కొనసాగిస్తోంది. ఇరాన్లోని ఖర్గ్ ఐలాండ్ లో ఉన్న దాదాపు 50 లక్ష్యాలపై తమ దళాలు దాడులు జరిపినట్లు అమెరికా వెల్లడించింది. అక్కడి రక్షణ వ్యవస్థలపై కూడా దాడులు చేసినట్లు తెలిపింది. ఈ ద్వీపాన్ని స్వాధీనం చేసుకోవడానికి మెరైన్లతో ఆపరేషన్ చేపట్టడానికి అగ్రరాజ్యం యోచిస్తున్నట్లు సమాచారం. ఇరాన్లోని పలు ప్రాంతాల్లోనూ అమెరికా-ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ స్పందించింది. ఈ రాత్రికి ఇరాన్ నాగరికత తుడిచి పెట్టుకోబోతోందంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను తిప్పికొట్టింది. అమెరికా, దాని మిత్రదేశాలే పురాతన నాగరికత కలిగిన ఇరాన్ నుంచి మరిచిపోలేని దెబ్బను రుచి చూస్తారంటూ పేర్కొంది. ఈ మేరకు దక్షిణ ఆఫ్రికాలోని ఇరాన్ ఎంబసీ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది.

## రెడ్ లైన్స్ దాటొద్దు

టెహ్రాన్/వాషింగ్టన్, ఏప్రిల్ 7: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్నాయి. అటు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇటు ఇరాన్ మధ్య జరుగుతోన్న సవా ళ్లు, ప్రతి సవాళ్లతో యుద్ధభూమి మరింత వేడెక్కింది. హ ర్మూజ్ జలసంధిని తెరవడానికి ట్రంప్ విధించిన గడువు సమీపిస్తున్న తరుణంలో ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. అగ్రరాజ్యంతో జరుగుతున్న సంప్రదింపులు, శాంతి చర్చలకు తలుపులు మూసేసింది. ఈ మేరకు ఇరాన్ ప్రభుత్వ పత్రిక టెహ్రాన్ టైమ్స్ సోషల్ మీడియాలో ప్రకటన చేసింది. "అమెరికాతో ఉన్న అన్ని దౌత్య, పరోక్ష సంప్రదింపులు, చర్చల మార్గాల నుంచి ఇరాన్ వైదొలగింది. ఇరు దేశాల మధ్య సందేశాల మార్పిడిని కూడా ముగించింది" ఎక్స్ (ట్విట్టర్) వేదికగా వెల్లడించింది. ఇరాన్ నాగరికత మొత్తం నేటి రాత్రితో అంతమైపోతుందన్న ట్రంప్ బెదిరింపులకు ఇరాన్ దీటుగానే కౌంటర్ ఇచ్చింది. అమెరికా, దాని మిత్రులు కూడా తమ దెబ్బ ఎలా ఉ టుందో రుచి చూస్తాయని హెచ్చరించింది. ఈ క్రమంలోనే పాకిస్థాన్, టర్కీ, ఈజిప్టు మధ్యవర్తిత్వంతో అమెరికాతో జరుగుతున్న చర్చలకు ఇరాన్ ముగింపు పలికింది. తమ 'రెడ్ లైన్స్' (హద్దులు) దాటితే పరిణామాలు తీవ్రంగా ఉ టాయని, తమ స్పందన పశ్చిమాసియా దాటి విస్తరిస్తుందని ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ వార్నింగ్ ఇచ్చింది. ఇప్పటికే గల్ఫ్ లోని అమెరికా సైనిక స్థావరాలు, ఇజ్రాయెల్పై బాలిస్టిక్, క్రూయిజ్ క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేసినట్లు రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ప్రకటించింది. సౌదీ అరేబియాలో అమెరికాకు చెందిన రెండు పెట్రోకెమికల్ కాంప్లెక్సు, ఇజ్రాయెల్ సైనిక సామాగ్రి తరలించే నౌకపై కూడా కచ్చితమైన దాడులు చేశామని పేర్కొంది. పౌర లక్ష్యాలను తాము టార్గెట్ చేసుకోమని, కానీ తమ పౌర మౌలిక సదుపాయాలపై దాడులు చేస్తే మాత్రం వెనకడుగు వేసే ప్రసక్తేలేదని, ప్రతీకారం తీర్చుకుంటామని పునరుద్ఘాటించింది.

**మరో బాంబ్ పేల్చిన ఇరాన్**

ఓ సైకో తమని ఏం చేయాలేడని చెప్పిన ఇరాన్.. ఇ ప్పటికే చర్చల ప్రక్రియని నిలిపివేసింది. 'మా ఇంధన వ నరులు, బ్రిడ్జిలపై దాడి చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటా ప్రపంచ చమురు రవాణా మొత్తాన్ని అస్తవ్యస్తం చే స్తాం' అని ఇరాన్ అల్టిమేటం జారీ చేసింది. ఇకపోతే ఆ సియా, యూరప్, ఉత్తర అమెరికా, పశ్చిమాసియా నౌ క లకు గేట్వేగా ఉండే బాబ్ అల్ మండేబ్ మార్గాన్ని మూ సేస్తామని ఇరాన్ వార్నింగ్ ఇచ్చింది. ఈ రూట్లో ని త్యం 45 లక్షల బ్యారెల్ల చమురు రవాణా జరుగుతుంది. ప్రపంచ చమురు వాణిజ్యంలో 12శాతం ఈ మార్గంలోనే రవాణా జరుగుతుంది. ఒకవేళ ఇది మూసుకుపోతే మరింత ఇంధన సంక్షోభం తలెత్తడం గ్యారంటీ. ఇప్పటికే హర్మూజ్ జలసంధి మూతపడగా.. ఇప్పుడు బాబ్ అల్ మండేబ్ మార్గాన్ని కూడా మూసేస్తే ఆఫ్రికా దేశాల చుట్టూ తిరిగి రావడానికి 14 రోజులు పడుతుంది.

## బెంగాల్పై కన్నేస్తే.. పాక్ ముక్కలే

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7: పాకిస్థాన్ కు రక్షణశాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ స్ట్రాంరగ్ వార్నింగ్ ఇచ్చారు. బెంగాల్ కన్నేస్తే ఈసారి పాక్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలియాలంటూ హెచ్చరికలు చేశారు. భవిష్యత్తులో భారత్ ఏమైనా దాడులకు పాల్పడితే.. కోల్కతానూ లక్ష్యంగా చేసుకుంటామని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల కవ్వింపులకు పాల్పడ్డారు. కోల్కతాపై దాడి చేస్తామన్న పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యలపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ ఘాటుగా స్పందించారు. ఇలాంటి రెచ్చగొట్టే ప్రకటనలను ఆయన చేయకుండా ఉండాల్సిందని, బెంగాల్పై కన్నేస్తే పాకిస్థాన్ ఎన్ని ముక్కలుగా విడిపోతుందో భగవంతుడికే తెలియాలని అన్నారు. ఈ వ్యాఖ్యల పైనే తాజాగా రాజ్నాథ్ ఘాటుగా స్పందించారు. ఓ వార్తా సంస్థతో ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యల వల్లనే 55 ఏళ్ల క్రితం పాక్ రెండుగా విడిపోయిన విషయాన్ని గుర్తుచేశారు. 1971లో జరిగిన యుద్ధంలో పాకిస్థాన్ నుంచి విడిపోయి బంగ్లాదేశ్ స్వతంత్ర దేశంగా ఏర్పడింది. నాడు బంగ్లా విముక్తి పోరాటానికి భారత సైన్యం అండగా నిలిచింది. ఉద్రిక్తతలను పెంచే ప్రకటనలు చేయవద్దని ఇస్లామాబాద్ను ఆయన హెచ్చరించారు. వారు బెంగాల్పై కన్నేస్తే.. ఈసారి పాక్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలియాలి అని వ్యాఖ్యానించారు. భారత్ భవిష్యత్తులో ఎలాంటి దుస్సాహసాలకు పాల్పడినా కోల్కతాపై దాడి చేస్తామని ఖవాజా ఆసిఫ్ గత శనివారంనాడు నోరుపారేసుకున్నారు. దీనిపై తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్ర మమతా బెనర్జీ, ఎంపీ అబిషేక్ బెనర్జీ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలకు దిగింది. కోల్కతాపై దాడి చేస్తామని బహిరంగంగా బెదిరించినా ఖవాజా ఆసిఫ్ ప్రకటలను ఖండించే ధైర్యం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ కు లేకుండా పోయిందని అభిషేక్ బెనర్జీ విమర్శించారు. ఒక ఔన్సు ధైర్యం ఉన్నా కేంద్ర బలగాలకు, బీఎస్ఎఫ్, ఇండియన్ ఆర్మీకు పాక్ ఆక్రమిత కశ్మీరు తిరిగి పట్టుకునేందుకు స్వేచ్ఛనివ్వాలని అన్నారు. మోదీ, అమిత్, రాజ్నాథ్ సింగ్కు ఆ సాహసం ఉందా? అని ప్రశ్నించారు. మమతా బెనర్జీ సైతం కోల్కతాపై దాడి చేస్తామన్న పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యలపై ప్రధాని మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. భారత్ స్పందన తీవ్రంగా ఉంటుందని ఆయన ఎందుకు హెచ్చరించలేకపోతున్నారు? అని నిలదీశారు. ప్రధాని రాజీనామాకు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో రాజ్నాథ్ సింగ్ తాజాగా స్పందించడం ప్రాధాన్యం సంతరించుకుంది.


# ప్రవర్తన మారకపోతే ఇబ్బంది పడతావు..

-మొదటిపేజీ తరువాయి

వ్యక్తుల కంటే పార్టీయే ముఖ్యం. పార్టీకి ఇబ్బంది కలిగేలా ఎవరు ప్రవర్తించినా సహించను" అని సీఎం హెచ్చరించారు. "ఎన్నికల్లో గెలవడం మీ సొంత ప్రతిభ అనుకోవద్దు. అది కూటమి పార్టీల ఐక్యతతో వచ్చిన విజయం. మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచినవారు మరింత అణకువగా ఉండాలి" అని ఆయన సూచించారు.

PEN SATTA
Telugu Daily
పెన్ సత్తా
బుధవారం 8 ఏప్రిల్ 2026

## హరీష్ రావు పర్యటనతో అధికార పార్టీలో గుబులు



**వనపర్తి జిల్లా పాన్ సత్తా** వనపర్తి జిల్లాలో గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ ప్రతిపాదన విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ మాజీ మంత్రివర్యులు తన్నీరు.హరీష్ రావు భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలి అని పెబ్బేర్ మండల,పట్టణ ముఖ్యుల సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా గట్టు యాదవ్ మాట్లాడుతూ ప్రజల అభీష్టం మేరకు ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని అట్లా కాకుండా కమిషన్ల కోసం ప్రజాధనాన్ని దోచుకోవడానికి స్థానిక ఎం.ఎల్.ఏ కుట్రలు పన్నుతున్నారని గట్టు యాదవ్,నందిమల్ల.అశోక్ దుయ్యబట్టారు.

హరీష్ రావు పర్యటనతో అక్రమార్కుల గుండెల్లో గుబులు పుడుతుందని అందుకే కమిటీల పేరిట అబద్ధపు ప్రచారానికి ఎం.ఎల్.ఏ తెరలేపారని అన్నారు.

ప్రతిపాదన చూపెట్టి కాంట్రాక్టర్ల దగ్గర మోబిలైజేషన్ అడ్వాన్సులు తీసుకున్న ఘనత మేఘారెడ్డిది అని అన్నారు.

99రోజులుగా దీక్షలు చేస్తున్న రైతులు 1352 ఎకరాలకు ముంపు పొంచివుందని 1800కోట్ల ప్రతిపాదనలతో కమిషన్లు కొట్టేయడానికి దండుపాళ్యం ముఠా బయలు దేరిందని ఆరోపించారు.

హరీష్ రావు పర్యటన కోసం పెబ్బేరు మండలం,పట్టణం నుండి వేలాదిగా తరలిరావాలని గట్టు యాదవ్,నందిమల్ల.అశోక్ పిలుపునిచ్చారు.

ఈ సమావేశములో వనం.రాములు,దిలీప్ రెడ్డి,కర్రెస్వామి,పెద్దింటి. వెంకటేష్,రాజశేఖర్,శంకర్ గౌడ్,ఎద్దుల.సాయికుమార్,శంకర్ నాయుడు,రహీమ్,మన్యం,తదితరులు పాల్గొన్నారు.

## అంకుర్‌లో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి జిల్లా: పాన్ సత్తా:**వనపర్తి మండలం గుంటూరు గ్రామంలోని అంకుర్ ప్రాంతంలో నిర్మితమైన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలకు వనపర్తి శాసనసభ్యులు శ్రీ తూడి మేఘారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

సొంత ఇంటి కల నెరవేర్చుకున్న ఆనందంలో ఉన్న లబ్ధిదారులకు ఎమ్మెల్యే నూతన వస్త్రాలను అందజేసి అభినందించారు. ఎన్నో సంవత్సరాలుగా సొంత ఇల్లు కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల ద్వారా సహాయం అందడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో అంకుర్ గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మి భీష్ముడు, కొండకింది శారద శేఖర్ రెడ్డి, కావేరి వెంకటేశ్వర్ రెడ్డి, నిర్మల శేఖర్ రెడ్డి, మాధవి ముత్యాలు కుటుంబాలు గృహప్రవేశాలు నిర్వహించాయి.

ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ, గతంలో సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడ్డామని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తమ కల నెరవేరిందని తెలిపారు. ఇందుకు ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

## పెద్ద కొడుకులా సేవ చేస్తా: ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి జిల్లా: పాన్ సత్తా:**వనపర్తి నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి తాను పెద్ద కొడుకులా సేవ చేస్తానని, నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు.

వనపర్తి పట్టణంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పుట్టింటి కానుకగా నూతన వస్త్రాలు అందజేసి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

20వ వార్డుకు చెందిన ఏర్పుల శాంతమ్మ--గురువయ్య, రామేశ్వరమ్మ--బాలస్వామి, 15వ వార్డుకు చెందిన అలివేల నరేందర్, 33వ వార్డుకు చెందిన నస్రీన్ బేగం--అబ్దుల్ రెహమాన్ కుటుంబాలకు ఆయన నూతన వస్త్రాలను అందించారు.

ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ, సొంత ఇల్లు కల నెరవేరుతుందో లేదో అనుకున్న తమకు కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల సహాయం అందించి ఆ కలను నిజం చేసిందని తెలిపారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలు మారినా ఇల్లు కట్టించలేదని, ప్రస్తుతం ప్రభుత్వం తమకు తోడ్పాటు అందించిందని పేర్కొన్నారు.

సొంత ఇంటి కల నెరవేర్చినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి, పాన్ సత్తా:**నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. మంగళవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా అర్హులైన వారికి నిరంతరం ఆర్థిక సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే నిరుపేదల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రతి లబ్ధిదారునికి రూ.5 లక్షలు మంజూరు చేసి సొంత ఇంటి కలను నెరవేర్చుతున్నామని తెలిపారు. దీని వల్ల ఎన్నో సంవత్సరాలుగా ఇల్లు లేని నిరుపేదలు ఇప్పుడు సొంత గృహం కలిగిన వారిగా మారుతున్నారని చెప్పారు.

అలాగే రేషన్ కార్డు లేని ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డులు జారీ చేసి, సన్న బియ్యం పంపిణీ ద్వారా ఆకలి సమస్యను తగ్గిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గంలోని 8 మండలాలు, రెండు మున్సిపాలిటీలకు చెందిన 178 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.1,16,000 విలువైన చెక్కులు అందజేశారు.




ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.
కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీలో పాల్గొన్న డి ఎం హెచ్ ఓ. డా. తుకారాం రాథోడ్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాన్ సత్తా:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజ పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలోని భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా బూర్గంపాడు మండలంలో నిర్వహించిన ర్యాలీలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. తుకారాం రాథోడ్ సక్రియంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కేజీబీవీ బాలికల పాఠశాల ఆధ్వర్యం లో, పిహెచ్‌సీ ఎం.పి. బంజారా ఆరోగ్య సిబ్బందితో కలిసి నిర్వహించారు. ర్యాలీ కేజీబీవీ పాఠశాల ప్రాంగణం నుండి ప్రారంభమై బూర్గంపాడు బస్టాండ్ వరకు సాగింది. ఈ ర్యాలీలో విద్యార్థులు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని ఆరోగ్యం శ్రేయస్సుపై అవగాహన నినాదాలు చేశారు.అనంతరం పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేయగా, డీ ఎం అండ్ హెచ్ ఓ డా. తుకారాం రాథోడ్ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆరోగ్య సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన ఆరోగ్య అవగాహన యొక్క ప్రాముఖ్యతను వివరించి, ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య దినోత్సవ థీమ్ గురించి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డా.తుకారాం రాథోడ్ డీ ఎం అండ్ హెచ్ ఓ.డా. నవీన్ మెడికల్ ఆఫీసర్, పిహెచ్‌సీ ఎం.పి. బంజారా, మోహన్ డీపీఎంఓ ఎం. పి. హెచ్. ఈ.ఓ రవి, ఏఎన్ఎంలు, సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తలు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

తదుపరి, డీఎంఅండ్‌హెచ్‌ఓ డా. తుకారాం రాథోడ్ గారు, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. ఎం. శ్రీధర్ తో కలిసి భద్రాచలం డై. డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో 7 ఉపకేంద్రాల ఆశా కార్యకర్తల కోసం నిర్వహించిన ఆశా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఆశా కార్యకర్తల రికార్డులను పరిశీలించి, వారి పనితీరు సాధనలపై అభిప్రాయాలను సేకరించారు. ముఖ్యంగా క్రింది అంశాలపై సమీక్ష నిర్వహించారు.గర్భిణీ మహిళల నమోదుఅధిక ప్రమాద గర్భధారణల గుర్తింపు నిర్వహణ ప్రారంభ దశలో ఏ ఎన్ సీ నమోదు మెరుగుదల ఈ కార్యక్రమంలో డా. తుకారాం రాథోడ్ డీఎంఅండ్‌హెచ్‌ఓ, డా. ఎం. శ్రీధర్ డై. డీ ఎం అండ్ హెచ్ ఓ, డా. శరత్ ఎం.ఓ, ఆర్బీఎస్కె), సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఎంఫిహెచ్ఏలు, ఎం.పి.హెచ్.ఈ.ఓ గోండి వెంకటేశ్వర్లు, ఆశా కార్యకర్తలు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.,

## ఇష్టపడి చదివినప్పుడే అనుకున్న స్థాయికి ఎదుగుతాము, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్పీ రాంబాబు

- కన్నా వారి కలలను నిజం చేయడమే
- ఉన్నంత చదువు




**చేగుంట పాన్ సత్తా::** చేగుంట మండలంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చందాయిపేటలో రోల్ మోడల్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చందాయిపేట పూర్వ విద్యార్థి డాక్టర్ ఎస్.పి రాంబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివినప్పుడే ఉన్నత స్థాయికి ఎదుగుతారని, విద్యార్థులు ఏకాగ్రతతో, ఓపికతో చదివినప్పుడే విద్యార్థులకు చదువు అర్థమవుతుందని వారు అన్నారు. నేను కూడా ఇదే పాఠశాలలో తెలుగు మీడియం లో చదివి ఎంబిబిఎస్ సీటు సాధించి, గాంధీ హాస్పిటల్ లో అసోసియేట్ ప్రొఫెసర్, సివిల్ సర్జన్ గా విధులు నిర్వహిస్తున్నానని, మీరు కూడా కష్టపడి చదివితే నాకంటే మీరు ఉన్నత స్థాయిలో ఉంటారు అని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు విఠల్ రెడ్డి, వరాల నర్సింలు, సౌజన్య, స్వప్న, దామోదర్, శంకర్, సలీం, శ్రీనివాస్,రాములు, యాదగిరి బంగారయ్య పూర్వ విద్యార్థులు తాలూకా సాయిబాబా, సిద్ధిరాములు, చల్లా లక్ష్మణ్, చల్లా రామకృష్ణ, మోజామిల్ తదితరులు పాల్గొన్నారు

## గిరిజన ప్రాంతాల్లో ఉత్తమ వైద్య సేవలకు రాష్ట్ర స్థాయి గుర్తింపు.

**భద్రాద్రి కొత్తగూడెం టీవీవీపీ ఆసుపత్రులకు అత్యధిక అవార్డులు.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాన్ సత్తా:**99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రకటించిన అవార్డుల్లో గిరిజన జిల్లా భద్రాద్రి కొత్తగూడెం విశిష్ట స్థానం సంపాదించింది. జిల్లా డీసీహెచ్ఎస్ డా. రవి బాబు పరిధిలోని వైద్య విధాన పరిషత్( టి వి వి పి ) ఆసుపత్రులు అత్యధిక అవార్డులు సాధించడం విశేషం.

గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన, సమయోచిత వైద్య సేవలు అందించడంలో చూపిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డులు లభించాయి. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా ఈ రోజు అవార్డుల ప్రదానం హైదరాబాద్ లోని రవీంద్రభారతి లో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యదర్శి శ్రీమతి క్రిస్టినా, కమిషనర్ ఫ్యామిలీ ఒ హెల్త్ శ్రీమతి సంగీత, టీవీవీపీ కమిషనర్ అజయ్ కుమార్ , హైదరాబాద్ జిల్లా కలెక్టర్ మరియు ఆరోగ్య శాఖకు సంబంధించిన పలు విభాగాధిపతులు పాల్గొన్నారు.

ఈ అవార్డులు అందుకున్న వారిలో సి హెచ్ సీ పాల్వంచకు చెందిన డా. శైలేష్ కుమార్ ( సి ఏ ఎస్ –ఆర్థో), డా. పి. రామ్ ప్రసాద్ ( డివైసిఎస్ –అనస్థీషియా), ఏరియా హాస్పిటల్ భద్రాచలం నుంచి డా. క్రపా విజయ్ (డివైసిఎస్–పెడియాట్రిక్స్), నర్సింగ్ ఆఫీసర్ శ్రీమతి కృష్ణవేణి, ఏ బి ఏ ఎస్ సేవలలో ఏ. వెంకట రావు (98%), అలాగే ల్యాబ్ సేవల



విభాగంలో భద్రాచలం మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ కృష్ణ ఉన్నారు. ఏరియా హాస్పిటల్ మనుగూరు నుంచి నర్సింగ్ ఆఫీసర్ శ్రీమతి మానస , సీఎంఎస్ ఇంచార్జ్ ఫార్మాసిస్ట్ గ్రేడ్--× ఏ. శారధ అవార్డులు అందుకున్నారు. అదనంగా భద్రాచలం, మనుగూరు, చర్ల వంటి గిరిజన ప్రాంతాల్లో ఉత్తమ సేవలు అందించినందుకు "బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇన్ ట్రైబల్ ఏరియా" విభాగంలో డీ సి హెచ్ ఎస్ డాక్టర్ జి రవి బాబు మూడు అవార్డులు ఆయా సూపరింటెండెంట్లు అయిన రామ కృష్ణ,గౌరీప్రసాద్, సాయి వర్ధన్ లతో కలిసి అందుకున్నారు..

జిల్లా టీవీవీపీ ఆసుపత్రులు ఇప్పటికే పలు సందర్భాల్లో రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు పొందగా, ఈ అవార్డులు గిరిజన ప్రజలకు అందిస్తున్న ఉత్తమ వైద్య సేవలకు మరో గొప్ప గుర్తింపుగా నిలిచాయి

## జగన్నాథపురంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ తాళ్ళూరి స్వప్న

**చింతకాని పాన్ సత్తా:ప్రతినిధి.**ఈ కేంద్రం ద్వారా క్వింటాకు రూ. 2400/- మద్దతు ధరతో, ఎకరానికి 26 క్వింటాళ్ల చొప్పున ప్రభుత్వం కొనుగోలు చేయనుంది.తెలిపారు.

మొక్కజొన్నకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నందుకు గ్రామ రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రైతులకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి, డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క కి ఈ సందర్భంగా వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో.... మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున, మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఒచింతకాని మహిళా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, చింతకాని సీ ఈ ఓ శ్రీనివాసరావు, ఏఈఓ కార్తీక్,జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, గ్రామ కార్యదర్శి చామర్తి కృష్ణమాచారి,వార్డు సభ్యులు తోటకూరి హరీష్, గమ్మిడి శీను, కాంగ్రెస్ నాయకులు తాళ్ళూరి రమేష్, తోటకూరి సైదేశ్వరరావు, నరసింహారావు, తన్నీరు పుల్లారావు, మాజీ సర్పంచ్ ఆలస్యం నాగయ్య,గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెట్టల కృష్ణ, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు యరమల ప్రసాద్,ముల్లంగి కోటయ్య,రైతులు బండారుపల్లి వెంకటేశ్వర్లు, ముల్లంగి మురళి, కాశీమల రవి,యరమల రాము, చిర్ర రామయ్య,మెట్టెల బాస్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల వద్దకే వెళ్లి న్యాయం జరిగేలా చర్యలు.





**బాధితుడి వద్దకే వెళ్లి ఖీ×= నమోదు-**

**వలిగొండ మండలం పాన్ సత్తా:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ.

ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా వెంటనే స్పందించి సహాయం చేయడం పోలీస్ శాఖ బాధ్యత అని మరోసారి నిరూపితమైంది. పోలీస్ స్టేషన్‌కు వెళ్లలేని స్థితిలో ఉన్న బాధితుడి వద్దకే వెళ్లి ఖీ×= నమోదు చేసిన ఘటన వలిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.

ఈ రోజు సుమారు 11:00 గంటల సమయంలో వీ తుర్కపల్లి గ్రామానికి చెందిన ఉడుత నరసింహ అనే వ్యక్తి తనను తన గ్రామానికి చెందిన మర్రి చంద్రయ్య అనే వ్యక్తి కర్ర తో కొట్టగా, గాయపడిన అతను స్థానిక రేణుకా దేవి హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా హాస్పిటల్ వారు మీజ కోసం పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వగా అతను పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు ఇవ్వలేని పరిస్థితిలో ఉండగా వెంటనే వలిగొండ ఎస్.ఐ. యుగేందర్ గారి ఆదేశాల మేరకు, ఏఎస్ఐ జాఫర్, టెక్ టీమ్ కానిస్టేబుల్స్ అనిల్, శంకర్, మహిళ కానిస్టేబుల్ సింధు తో పాటు సంఘటన స్థలానికి స్వయంగా వెళ్లి బాధితుడిని పరామర్శించి, అతని నుండి ఫిర్యాదును స్వీకరించారు.

బాధితుడి పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, న్యాయం ఆలస్యం కాకూడదనే ఉద్దేశంతో సంఘటన స్థలంలోనే ఆన్-సైట్ ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి, కేసును దీచీూ చట్టం ప్రకారం నమోదు చేశారు.

పోలీస్ స్టేషన్‌కు వెళ్లలేని పరిస్థితిలో ఉన్నా కూడా ప్రజలు నిరాశ చెందాల్సిన అవసరం లేదని ఈ ఘటన స్పష్టంగా తెలియజేస్తోంది. యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసులు ప్రజల భద్రత కోసం ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు. అవసరమైన సందర్భాల్లో పోలీసులు స్వయంగా ప్రజల వద్దకే వెళ్లి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటారు. ఈ సంఘటన పోలీసులు ప్రజలకు ఎంత దగ్గరగా ఉన్నారో, ప్రజల సమస్యలను ఎంత బాధ్యతగా తీసుకుంటారో చూపించే మంచి ఉదాహరణగా నిలిచింది.

# సాంఘిక సంక్షేమ పాఠశాల, అప్పర్ ప్రైమర్ హాస్పిటల్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.**

**ప్రతినిధి : పాన్ సత్తా:**

మంగళవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్, మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూరు పట్టణ కేంద్రంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికల)ప్రీ మెట్రిక్ , పోస్ట్ మెట్రిక్ అప్పర్ ప్రైమర్ హాస్పిటల్, హెల్త్ సెంటర్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు,

ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో తరగతి గదులు, డార్మెంటరీ, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, టాయిలెట్స్, పరిసరాలను పరిశీలించి విద్యార్థిని, విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు,

ప్రభుత్వం కల్పించే పక్కా డైట్ మెనూ ను కచ్చితంగా అమలు చేయాలని, నాణ్యమైన వేడివేడి ఆహార పదార్థాలను అందించాలని, భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు వహిస్తూ భోజనం, టిఫిన్స్, స్నాక్స్ సిద్ధం చేయాలని,

పిల్లలకు, వసతి గృహాలు పాఠశాలలో భోజనం సిద్ధం చేసే సిబ్బందికి షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించి అట్టి నివేదికలను సమర్పించాలని సంబంధిత వార్డెన్, ప్రిన్సిపల్ను ఆదేశించారు,

ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన వసతి గృహాలను క్రమం తప్పకుండా బ్రేక్ ఫాస్ట్, భోజనం, డిన్నర్ సమయాలలో సందర్శించి వారితో కలిసి భోజనం చేయాలని సూచించారు,

ప్రతి విద్యా సంస్థ వసతి గృహాలలో కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేయాలని అందుకు సంబంధించిన కి సంబంధిత శాఖ ప్రధాన అధికారి లేదా ప్రత్యేక అధికారి వద్దనే ఉండాలని, భోజనం, సౌకర్యం తదితర అంశాలపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు,

ప్రస్తుత వేసవికాలం నేపథ్యంలో విద్యార్థిని విద్యార్థులకు అన్ని ఏర్పాట్లను, సౌకర్యాలను కల్పించాలని తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు,

వసతి గృహాలలో హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్ ,సానిటేషన్ లపై పిల్లలకు అవగాహన కల్పించాలని తెలిపారు,

ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు, పిల్లల యొక్క హాజరు శాతం పూర్తిగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు,

నూతన టెక్నాలజీ ఏఐ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా తరగతులను నిర్వహించి ఉత్తమ ఫలితాలను సాధించుటకు కృషి చేయాలని తెలిపారు,

పిల్లల యొక్క మానసిక, ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉండాలని విద్యతోపాటు క్రీడల్లో నైపుణ్యత ఉండే విధంగా ప్రతి విభాగం టీచర్ ముందుకు సాగాలన్నారు,

అనంతరం అప్పర్ ప్రైమర్ హాస్పిటల్, కమ్యూనిటీ హెల్త్ ను సందర్శించి ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు,

మందుల స్టాక్ రిజిస్టర్, తదితర రికార్డులను తనిఖీ చేశారు, హాస్పిటల్ పరిధిలోని సబ్ సెంటర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ద్వారా మెరుగైన వైద్యం ప్రతి ఒక్కరికి అందించాలని సూచించారు, వైద్యం కోసం వచ్చే వారికి సేవలు అందించడం కోసం డాక్టర్స్ నిత్యం అందుబాటులో ఉండాలని, వేసవి ప్రభావం నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలు నిర్వహించాలని, అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు,

సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని మాత, శిశు మరణాలను జరగకుండా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బంది పోలీస్ సంబంధిత విభాగాలు నిత్యం ప్రైవేటు ఆసుపత్రులపై నిఘా పెట్టాలని ఆదేశించారు,

అక్రమ స్కానింగ్ లు, లింగ నిర్ధారణ పరీక్షలు నిబంధనలకు విరుద్ధంగా నడిచే ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు,

వైద్యం కోసం వచ్చే ప్రతి ఒక్కరికి ధైర్యం భరోసా కల్పించాలని తమ పరిధిలో ఉన్నటువంటి సేవలను వేగంగా అందించాలని సూచించారు,

ఆశా కార్యకర్తలతో మాట్లాడుతూ వార్డు గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ ను మెయింటైన్ చేయాలని, గర్భిణీ స్త్రీలను, చిన్న పిల్లలను ఇతర వ్యాధిగ్రస్తులను గమనిస్తూ ఉండాలని, సూచించారు,

కలెక్టర్ వెంట తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, సాంఘిక సంక్షేమ శాఖ డిసిఓ జయశ్రీ, ప్రిన్సిపల్ రత్నమాల, హాస్పిటల్ డాక్టర్స్ సుగుణాకర్ రాజు, నందన దేవి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు,






# భూభారతి ఈ సర్వే కు శ్రీకారం, ప్రభుత్వ అధికారులు



**చేగుంట:పాన్ సత్తా:** చేగుంట మండల్ ఇబ్రహీంపూర్ గ్రామంలో భూ భారతి ద్వారా భూ సమస్యలు పరిష్కారం చూపిన ప్రభుత్వ అధికారులు ఇబ్రహీంపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా 'భూభారతి - భూముల రీ సర్వే' గ్రామసభను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తూప్రాన్ రెవెన్యూ డివిజనల్ అధికారి ( ఆర్డీవో ) జయచంద్ర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, సర్వే ప్రక్రియపై ప్రజలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ఇబ్రహీంపూర్ గ్రామ పరిధిలోని మొత్తం 6,505.09 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పట్టా భూములు, ప్రభుత్వ భూములు, అటవీ (ఫారెస్ట్) ప్రాంతాలు, ఇరిగేషన్ భూములను అత్యాధునిక సాంకేతికతతో సర్వే చేస్తామని వెల్లడించారు. ?సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కిషన్, మాట్లాడుతూ.. పాత రికార్డుల వల్ల తలెత్తుతున్న వివాదాలను పరిష్కరించి, డిజిటల్ మ్యాపింగ్ ద్వారా ప్రతి ఎకరాకు స్పష్టమైన హద్దులు నిర్ణయిస్తామని తెలిపారు. చేగుంట తహసీల్దార్ శివ ప్రసాద్ మాట్లాడుతూ.. ఈ సర్వే ద్వారా భూములకు పూర్తి భరోసా కలుగుతుందని, రైతులు అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డిపో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే సుజాత, ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్, చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కోమల జ్యోతి రామ్ రెడ్డి, ఉప సర్పంచ్ చౌదరి శ్రీనివాస్, పాలక వర్గం, జి పి ఓ సైదయ్య, గ్రామ కార్యదర్శి చంద్రశేఖర్, రెవెన్యూ సిబ్బంది, ఇబ్రహీంపూర్ గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మత్తేపల్లిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మత్తేపల్లి గ్రామ సర్పంచ్ కంచం ద్రౌపతి కోటేశ్వరరావు



**చింతకాని పాన్ సత్తా: ప్రతినిధి :** మత్తేపల్లి గ్రామంలో సొసైటీ మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా క్వింటాకు రూ. 2400/- మద్దతు ధరతో, ఎకరానికి 26 క్వింటాళ్ల చొప్పున ప్రభుత్వం కొనుగోలు చేయనుంది.

ఈ కార్యక్రమంలో మత్తేపల్లి గ్రామ సర్పంచ్ కంచం ద్రౌపది, ఉప సర్పంచ్ పగడాల పుల్లమ్మ, చింతకాని మండల సొసైటీ మాజీ డైరెక్టర్ వలమల రామారావు , వార్డు సభ్యులు వలమల వెంకట్రామయ్య, జిల్లపల్లి పెద్ద పుల్లయ్య, గ్రామ సెక్రటరీ ూ.=.ఖ రెడ్డి, చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బొలకొండ రామారావు, యువజన కాంగ్రెస్ ూజ సెల్ నాయకులు భీమల వెంకటేష్,మిరియాల శ్రీనివాసరావు, బొల్లికొండ వెంకట నారాయణ, వలమల నరేష్, తిరుపతి సంజీవరావు, తిరుపతి ప్రసాద్, బండి అప్పారావు, చిర్ర వెంకటవీరయ్య, బండి రామ్మూర్తి, తిరుపతి కోటేశ్వరరావు, వలమల రవి, మరియు రైతులు పాల్గొన్నారు.

మొక్కజొన్నకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నందుకు మత్తేపల్లి గ్రామ రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రైతులకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి, డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క కి ఈ సందర్భంగా వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బొప్పారం గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన గ్రామ సర్పంచ్.

- ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఆధ్వర్యంలో...



**చింతకాని పాన్ సత్తా: ప్రతినిధి.**

చింతకాని మండల పరిధిలో బొప్పారం గ్రామంలో మంగళవారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బొప్పారం గ్రామ సర్పంచ్ షేక్ రహమతుల్లా కొబ్బరికాయ కొట్టి పారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..తెలంగాణలో యాసంగి సీజన్ మొక్కజొన్న పంటకు మద్దతు ధర కల్పించేందుకు, మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను వేగంగా ప్రారంభిస్తోంది. క్వింటాలుకు ?2400 మద్దతు ధరతో ఎకరానికి 26 క్వింటాలతో పి ఏ సి ఎస్ కేంద్రాల ద్వారా కొనుగోళ్లు జరుగుతున్నాయి. రైతులు దళారులను ఆశ్రయించకుండా ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకుసూచించారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,చింతకాని సొసైటీ సీఈఓ శ్రీనివాస రావు, ఏఈఓ కార్తీక్, గ్రామ మాజీ సర్పంచ్,గ్రామ రైతులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ నియామకం

- అభినందలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీ కాలేషా



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పాన్ సత్తా:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుషాయిగూడ మున్సిపాలిటీ జవహర్ నగర్ పరిధిలో నూతన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా ఎన్నికైన మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ గారిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీ కాలేష గారు తన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ఎంతగానో దోహదపడతానని ఆశాభావం వ్యక్తం చేశారు పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా తనవంతుగా కృషి చేస్తానని నాకు ఈ పదవి రావడానికి కృషిచేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు

# కోహెడ మార్కెట్‌పై మళ్లీ మాటల యుద్ధం..



హరీష్ అబద్ధపు ప్రచారం: ఏఎంసీ చైర్మన్ ఆగ్రహం..

**రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్, పాన్ సత్తా::**కోహెడ పండ్ల మార్కెట్ వ్యవహారం మరోసారి రాజకీయంగా వేడెక్కింది. మాజీ మంత్రి హరీష్ రావు చేస్తున్న వ్యాఖ్యలు పూర్తిగా అబద్ధపు ప్రచారమని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ (గావీజ) చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. మంగళవారం తొర్రూరులోని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు ఈర్ష్యతో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. రైతులు, వ్యాపారులను మోసం చేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదేనని ఆరోపించారు. కోహెడ మార్కెట్‌ను సర్వం ముంచింది కూడా హరీష్ రావేనని వ్యాఖ్యానించారు. ఇకపై బీఆర్ఎస్ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించబోమని హెచ్చరించారు. కోహెడ మార్కెట్‌కు సంబంధించిన రెండు స్థలాలపై స్పష్టత ఇచ్చారు. ఒకటి హోల్‌సేల్ మార్కెట్‌కు, మరొకటి అంతర్జాతీయ స్థాయి మార్కెట్ (ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు) కోసం ఉపయోగిస్తామని తెలిపారు. దీనిపై దుష్ప్రచారం చేస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కోహెడలో పండ్ల మార్కెట్ కోసం 2011లోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు 178.09 ఎకరాలు కేటాయించిందని గుర్తు చేశారు. అయితే బీఆర్ఎస్ పాలనలో పదేళ్ల పాటు ఎలాంటి పురోగతి లేకపోయిందని విమర్శించారు. కొత్తపేట మార్కెట్‌ను 2020లో ఎలాంటి జీవో లేకుండా తొందరపాటుగా తరలించారని ఆరోపించారు. తాత్కాలికంగా టెంట్లు వేసి ఏర్పాటు చేసిన మార్కెట్ గాలివానకే కొట్టుకుపోయిందని, అనంతరం 2021లో బాటసింగారం హెచ్ఎండీఏ లాజిస్టిక్ పార్క్‌కు తరలించారని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు మార్కెట్ నిర్మాణం గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ప్రస్తుతం ఉన్న 178.09 ఎకరాల భూమిని ఎగుమతులు, దిగుమతుల కోసం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు అనుమతులు పొందేందుకు టీజీఐఐసీకి ఇచ్చినట్లు తెలిపారు. అదనంగా సర్వే నంబర్ 169/1లో సుమారు 239 ఎకరాలను కోహెడ మార్కెట్‌కు కేటాయిస్తూ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని వెల్లడించారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించే లక్ష్యంతో అంతర్జాతీయ స్థాయి మార్కెట్‌ను అభివృద్ధి చేస్తున్నామని, త్వరలోనే శంకుస్థాపన చేస్తామని చెప్పారు. ఒక స్థలం హోల్‌సేల్ వ్యాపారానికి, మరొకటి జాతీయ - అంతర్జాతీయ ఎగుమతులు, దిగుమతుల కోసం వినియోగిస్తామని వివరించారు. బీఆర్ఎస్ నేతలు రియల్ ఎస్టేట్ వ్యాపారులతో సమావేశాలు పెట్టడం మానుకుని, ధైర్యం ఉంటే రైతులు, మార్కెట్ వ్యాపారులతో మాట్లాడాలని సవాల్ విసిరారు. రైతుల భూముల విషయంలో తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఏఎంసీ వైస్ చైర్మన్ బాస్కర చారి, సభ్యులు బండి మధుసూదన్ రావు, పన్యాల జైపాల్ రెడ్డి, మేకం లక్ష్మి, గణేష్ నాయక్, మచ్చెందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నవరాజ్, వెంకటేశ్వర్లు గుప్తా, ఇబ్రహీం, పలువురు వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్లాపూర్మెట్టు ప్రాంతానికి షటిల్ సర్వీసులు..

ప్రయాణికులకు ఆర్టీసీ సౌకర్యం విస్తరణ..



**రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్, పాన్ సత్తా:** ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ విజయ్ వెల్లడించారు. నగర శివారు ప్రాంతాలైన అబ్దుల్లాపూర్మెట్టు, బాటసింగారం, కొత్తగూడెం ప్రాంతాల ప్రయాణికులకు ఆర్టీసీ ఊరట కల్పించింది. ఈ ప్రాంతాలకు ప్రత్యేకంగా షటిల్ బస్సు సర్వీసులను ప్రారంభించినట్లు హయత్నగర్-1 డిపో మేనేజర్ విజయ్ తెలిపారు. పెద్ద అంబర్పేట్, అబ్దుల్లాపూర్మెట్టు, బాటసింగారం, కొత్తగూడెం ప్రాంతాలను కలుపుతూ అఫ్జల్‌గంజ్, ఎల్‌బీనగర్ నుంచి ఈ ప్రత్యేక సర్వీసులు నడుస్తాయని చెప్పారు. ఉద్యోగులు, విద్యార్థులు, దినసరి ప్రయాణికుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. అఫ్జల్‌గంజ్ నుంచి కొత్తగూడెం వరకు ఉదయం 7.25, 7.35, 7.55, 8.10 గంటలతో పాటు మధ్యాహ్నం, సాయంత్రం సమయాల్లో కూడా పలు సర్వీసులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. తిరుగు ప్రయాణంలో కొత్తగూడెం నుంచి ఉదయం 8.55 గంటల నుంచి రాత్రి 7.50 వరకు బస్సులు నడుస్తాయని చెప్పారు. రద్దీ సమయాల్లో ప్రతి 15 నిమిషాలకు ఒక బస్సు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ బస్సుల్లో ఆధార్ కార్డు చెల్లుబాటు అవుతుందని తెలిపారు. ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ విజయ్ తెలిపారు.

## అక్రమ రేషన్ బియ్యం 26 క్వింటాళ్లు స్వాధీనం.. నిందితుడి అరెస్ట్..




**రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్, పాన్ సత్తా:**పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి 26 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని నిందితుడిని అరెస్ట్ చేశారు. నాగోల్ సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ తెలిపిన వివరాల ప్రకారం, ఉమ్మడి నల్లగొండ జిల్లా తుర్కపల్లి మండలం పెన్‌పహాడ్ గ్రామానికి చెందిన రవి నాయక్ అనే వ్యక్తి టీఎస్30టీఏ4286 నంబర్ గల టాటా ఏస్ వాహనంలో భారీగా రేషన్ బియ్యాన్ని అక్రమంగా శంషాబాద్ ప్రాంతానికి తరలిస్తుండగా, మంగళవారం నాగోల్ చౌరస్తా వద్ద ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో చేపట్టిన వాహనాల తనిఖీలలో అనుమానాస్పదంగా కనిపించిన వాహనాన్ని పోలీసులు ఆపి తనిఖీ చేయగా, అందులో పెద్ద మొత్తంలో రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. పరిశీలనలో సుమారు 26 క్వింటాళ్ల బియ్యాన్ని శంషాబాద్ పరిసరాల్లోని ఇటుక బట్టీలలో పనిచేసే కూలీలకు విక్రయించేందుకు తీసుకెళ్తున్నట్లు బయటపడింది. ప్రభుత్వం పేదలకు అందించే బియ్యాన్ని అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలించి లాభాపేక్షతో విక్రయించే ప్రయత్నం చేస్తున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై నిందితుడిపై 7 ఈసీ పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి, స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని పౌరసరఫరాల శాఖకు అప్పగించారు. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించారు. ఇలాంటి అక్రమ రవాణాలపై కఠిన నిఘా కొనసాగుతుందని పోలీసులు హెచ్చరించారు. అనుమానాస్పదంగా రేషన్ సరుకుల తరలింపు గమనించిన పౌరులు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన శాలివాహన సంఘం సభ్యులు



**శ్రీరంగాపూర్ పాన్ సత్తా::**శ్రీరంగాపూర్ మండల్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి బొడ్డుపల్లి శేఖర్ అనారోగ్యంతో మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న (కుమ్మర్ల) శాలివాహన సంఘం సభ్యులు అందరూ కలిసి వారి కుటుంబానికి 5000 ?రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు నరేష్ జానకి రాముడు చిన్న ఎల్ల స్వామి దశరథ జానకి రాముడు వెంకటేష్ నారాయణ పరుశురామ్ రాఘవేందర్ గోపాల్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరు నూతన ప్రెస్ క్లబ్ స్లాబ్ పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్

**పెబ్బేర్ పాన్ సత్తా::**పెబ్బేర్ నూతన ప్రెస్ క్లబ్ భవన నిర్మాణ పనుల్లో భాగంగా స్లాబు పనులను మంగళవారం ఉదయం ఘనంగా ప్రారంభించారు.

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపు పొందిన పెబ్బేరు ప్రెస్ క్లబ్‌కు సొంత భవనం అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ నిర్మాణాన్ని చేపట్టడం జరిగింది.

గతంలో ఆంధ్రప్రదేశ్ చీఫ్ విప్‌గా పనిచేసిన రావుల చంద్రశేఖర్ రెడ్డి. పెబ్బేరు పాత్రికేయులకు భవనం కేటాయించగా, దాదాపు 25 ఏళ్లుగా అదే భవనంలో కార్యకలాపాలు కొనసాగుతున్నాయి.

ప్రస్తుతం ఆ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో, నూతన భవనం నిర్మాణం అవసరమైంది.

ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి ని కోరగా, వెంటనే స్పందించి గత పాలకవర్గం కేటాయించిన స్థలంలో నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేసి పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ స్లాబు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాలవర్ధన్, కౌన్సిలర్లు హరి శంకర్ నాయుడు, తాటికొండ కృష్ణ, శివ సాయి, మన్యం, కాంగ్రెస్ నాయకులు షకీల్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్, కాంట్రాక్టర్ మోతే రాములు, మీడియా సభ్యులు పాల్గొన్నారు.

## వరంగల్ ఓసిటీలో. నాలుగో విడత ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమం



**వరంగల్ పాన్ సత్తా:**వరంగల్ ఓ-సిటీలో ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమానికి కుడా చైర్మన్‌కు ఆహ్వానం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్చి 6 నుండి జూన్ 12 వరకు నిర్వహిస్తున్న 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా వరంగల్ ఓ-సిటీలో ప్లాస్టిక్ నిర్మూలన 4వ విడత కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ ఓ-సిటీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఈరోజు కుడా కార్యాలయంలో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ని కలిసి విన్నవించారు.

ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు ప్లాస్టిక్ రహిత ఓ-సిటీ లక్ష్యంగా తాము చేస్తున్న ప్రయత్నాలను వివరించారు. సానుకూలంగా స్పందించిన చైర్మన్ , పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు రావడం హర్షణీయమని, ఇటువంటి కార్యక్రమాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు మరియు కుడా అధికారులు పాల్గొన్నారు.

## నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం...



ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**పెబ్బేర్ పాన్ సత్తా:** :ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తోందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు,కళ్యాణ లక్ష్మి చెక్కులు,షాది ముబారక్ చెక్కులను ఎప్పటికప్పుడు అర్హులైన లబ్ధిదారులకు అందిస్తూ వారికి ఎంతో తోడ్పాటును అందిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.మంగళవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ్ లక్ష్మి,షాదీ ముబారక్, చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో నిరుపేదల అభ్యున్నతి కోసం ఎంతగానో పాటుపడుతుందన్నారు.ఒక్కో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారునికి 5 లక్షల రూపాయలు చెల్లించి వారి సొంతింటి కల నెరవేరుస్తుందని దాంతో ఎన్నో ఏళ్లుగా సొంత ఇల్లు లేక నానా ఇబ్బందులు పడిన నిరుపేదలు నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సొంత గూడు ఏర్పాటు చేసుకున్నామని ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు.అలాగే రేషన్ కార్డు లేని ప్రతి నిరుపేదకు రేషన్ కార్డు ఇచ్చి వారికి సన్న బియ్యం పంపిణీ చేస్తూ నిరుపేదల ఆకలి తీరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని ఎమ్మెల్యే చెప్పారు.ఈ సందర్భంగా వనపర్తి నియోజకవర్గం పరిధిలోని 8 మండలాలు,రెండు మున్సిపాలిటీలకు సంబంధించి 178 మంది కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులకు ఆయన ఒక లక్ష 16 రూపాయల విలువగల చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా చెక్కులు పొందిన లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్,వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్,మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,అధికారులు ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు. వనపర్తి పట్టిన కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కపూట పనికి అనుమతినివ్వండి

తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (టి యు సి ఐ అనుబంధం)




**(మహబూబాబాద్ జిల్లా పాన్ సత్తా:** గత వారం రోజులుగా పగటిపూట భారీగా పెరిగిన ఎండల కారణంగా మున్సిపల్ కార్మికులకు ఒక పూట పనికి అనుమతినివ్వాలని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (టి యు సి ఐ అనుబంధం) ఆధ్వర్యంలో మంగళవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపల్ కమిషనర్ శ్యామ్సుందర్ కు ఒక వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు టి యు సి ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి మాట్లాడుతూ గత వారం రోజులుగా 35 డిగ్రీల సెల్సియస్ ఎండలు పెరిగినందున మధ్యాహ్నం రెండు గంటలకు డ్యూటీ చేయడానికి వచ్చే కార్మికులపై ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే ప్రమాదం ఉందని అన్నారు. పెరిగిన ఎండలలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు శరీరంలో నీటి నిలువలు తగ్గిపోయి ఎండ దెబ్బ వడదెబ్బ తగిలి అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని అన్నారు. శరీరంలో నీటినిలు తగ్గి ప్రాణాపాయ ప్రమాదం మంచి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుద్ధ కార్మికుల ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఉదయం 5 గంటల నుండి 12 గంటల వరకు ఒక్క పూట పనికి అనుమతులు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్యామ్సుందర్ మాట్లాడుతూ ఈ నెల 10 నుండి ఒక పూట పనిని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు టి యు సి ఐ జిల్లా కోశాధికారి కే సంపత్, యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అరవపల్లి వెంకన్న జిల్లా అధ్యక్షులు వేల్పుల మహేందర్ మాచర్ల మురళి తో పాటు శ్రీరాములు మహేష్,స్వరూప,లక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

# భారత వృద్ధి అంచనాలకు కోత

: ప్రస్తుత అంతర్జాతీయ ఉద్రిక్తతలు, ఇంధన వనరుల సరఫరాలో ఏర్పడిన ఆటంకాలతో భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి తగ్గొచ్చని ఐసీఐసీఐ బ్యాంక్ ఓ రిపోర్ట్‌లో అంచనా వేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2026–27లో భారత జీడీపీని గతంలో అంచనా వేసిన 7.2 శాతం నుంచి 6.8–6.9 శాతానికి తగ్గిస్తున్నట్టు పేర్కొంది. పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా అంతర్జాతీయంగా చమురు ధరలు పెరగడం, సరఫరా గొలుసులో తలెత్తిన అవరోధాలు దేశీయ ఉత్పత్తిపై ప్రభావం చూపుతున్నాయని బ్యాంక్ ఆందోళన వ్యక్తం చేసింది. ముఖ్యంగా పారిశ్రామిక రంగానికి అవసరమైన ఇంధన సరఫరాపై ఈ నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది. ”పారిశ్రామిక ఇంధన సరఫరాపై ఆంక్షలు ఉన్నందున, గృహ అవసరాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. దీనివల్ల ఎరువులు, సిరామిక్స్, లోహాలు, గాజు వంటి రంగాల ఉత్పత్తి ప్రభావితమయ్యే అవకాశం ఉంది” అని ఐసీఐసీఐ బ్యాంక్ నివేదిక స్పష్టం చేసింది. గతంలో 2022లో ఇంధన ధరలు పెరిగినప్పుడు

తయారీ రంగం ఏ విధంగా మందగించిందో గుర్తు చేసింది. ప్రస్తుతం మార్చి నెల తయారీ పీఎంఐ 53.9కి పడిపోవడం తక్షణ ప్రభావానికి నిదర్శనమని పేర్కొంది. విదేశీ వాణిజ్యం, చమురు ధరల ప్రభావంపై ఐసీఐసీఐ బ్యాంక్ ఆందోళన వ్యక్తం చేసింది. చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్ల వద్ద కొనసాగడం వృద్ధికి ప్రతికూలమని తెలిపింది. చమురు ధరలు 111 డాలర్ల వద్ద ఉన్నప్పుడు (2012–14) వాస్తవ జీడీపీ 5.7 శాతానికి పడిపోయిన



విషయాన్ని గుర్తు చేసింది. ప్రస్తుతం సరఫరా పరిమితులు హార్మూజ్ జలసంధి దిగ్బంధనం వల్ల ఎగుమతులు దెబ్బతినడం వంటి అంశాలు 2025–26లోని నాలుగో త్రైమాసికం, 2026–27లో మొదటి త్రైమాసికంపై తీవ్ర ప్రభావం చూపుతాయని ఐసీఐసీఐ బ్యాంక్ తన నివేదికలో

వెల్లడించింది. ఎగుమతుల్లో 15 శాతం వాటా ఉన్న గల్ఫ్ దేశాలకు రవాణా నిలిచిపోవడం కూడా ఈ వృద్ధి కోతకు మరో ప్రధాన కారణమని తెలిపింది.

# 2030కి మరో 25 లక్షల ఉద్యోగాలు




దేశీయ ఆరోగ్య సంరక్షణ, ఔషధ రంగాల్లో 2030 నాటికి 20–25 లక్షల కొత్త ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని ఉద్యోగ కన్సల్టెన్సీ సంస్థ అడెకో ఇండియా అంచనా వేసింది. ఈ రెండు రంగాలు సామర్థ్య–ఆధారిత వృద్ధి దశలోకి ప్రవేశిస్తున్నాయని పేర్కొంది. కార్మిక శక్తిలో 30–35% మందికి నైపుణ్యాల పునఃశ్చరణ అవసరమని తెలిపింది. ఆసుపత్రులు, ఆయుష్, వృద్ధుల సంరక్షణ, ఫార్మా, లైఫ్ సైన్సెస్, డయాగ్నొస్టిక్స్, టెలిమెడిసిన్, క్లినికల్ పరిశోధన, పబ్లిక్ హెల్త్ సిస్టమ్స్ వంటి రంగాల్లో నియామకాలు ఎక్కువగా స్పెషలైజేషన్, టెక్నాలజీ నైపుణ్యాలున్న వారికి లభిస్తాయని నివేదిక వివరించింది. 100 మందికి పైగా క్లయింట్ల నుంచి సేకరించిన వివరాల ఆధారంగా ఈ నివేదిక రూపొందించినట్లు అడెక్కో తెలిపింది. విశ్వసనీయ మార్కెట్ పరిశోధన ఆధారాలు కూడా తోడయ్యాయి. ఈ నివేదిక ప్రకారం.. ఆరోగ్య సంరక్షణ, ఔషధ రంగాల్లో వృద్ధి ఆర్థిక ప్రాబల్యంతో ముడిపడి ఉంటుంది. ఇది 2022లో జీడీపీలో 3.3 శాతంగా ఉండగా.. క్లినికల్ పరిశోధనా కార్యకలాపాలు, డిజిటల్ ఆరోగ్య స్వీకరణ, ఫార్మాస్యూటికల్ అభివృద్ధి, తయారీని ప్రపంచ వ్యాప్తంగా నిరంతరం అవుట్‌సోర్సింగ్ చేయడం వంటి వాటి మద్దతుతో 2030 నాటికి 5 శాతానికి చేరుకుంటుందని అడెక్కో ఇండియా అంచనా వేసింది. డయాగ్నొస్టిక్స్, ప్రివెంటివ్ హెల్త్‌కేర్, టెలిమెడిసిన్ వంటివి రెండో, మూడో అంచె పట్టణాలకూ విస్తరిస్తుండటంతో వీటికి గిరాకీలో 20–25% పెరుగుదల ఉంటుంది. సంక్లిష్ట జనరిక్స్, స్పెషాల్టీ థెరపీల, బయోలాజిక్స్ వైపు జరుగుతున్న మార్పునకు అనుగుణంగా, అధునాతన ఆర్ అండ్ డీ, రెగ్యులేటరీ ఉద్యోగాల కోసం నియామకాలు 25–30% పెరుగుతాయి. నియామకాల్లో 65–70% బెంగళూరు, హైదరాబాద్, ముంబయి, చెన్నై, దిల్లీ–ఎన్‌సీఆర్‌లలోనే కేంద్రీకృతమై ఉంటాయి. ఆసుపత్రి నెట్‌వర్క్‌లు, తయారీ క్లస్టర్‌లు, వికేంద్రీకృత డెలివరీ నమూనాల విస్తరణ మద్దతుతో పుణె, అహ్మదాబాద్, కోయంబత్తూర్ వంటి రెండో, మూడో అంచె నగరాల్లోనూ ఈ నియామకాలు క్రమంగా పెరుగుతున్నాయని అడెక్కో ఇండియా అసోసియేట్ డైరెక్టర్, హెడ్ ఆఫ్ సేల్స్–పర్మనెంట్ రిక్రూట్‌మెంట్ పీయుష్ సప్రూ వెల్లడించారు.

# జైప్రకాష్ అసోసియేట్స్ కొనుగోలులో అదానీకి గ్రీన్ సిగ్నల్

జైప్రకాష్ అసోసియేట్స్ కొనుగోలు వ్యవహారంలో అదానీ ఎంటర్‌ప్రైజెస్‌కికి గ్రీన్ సిగ్నల్ లభించింది. దివాళా ప్రక్రియలో ఉన్న జైప్రకాష్ అసోసియేట్స్ లిమిటెడ్ (జేఏఎల్) కోసం అదానీ ఎంటర్‌ప్రైజెస్ వేసిన రూ. 14,543 కోట్ల బిడ్‌పై మధ్యంతర స్టే ఇవ్వాలని మైనింగ్ దిగ్గజం వేదాంత చేసిన సవాలును సుప్రీంకోర్టు తిరస్కరించింది. వేదాంతతో పాటు ఇతర పక్షాలు తమ వాదనలను నేషనల్ కంపెనీ లా అప్పిలేట్ ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌ఏటీ) ముందు వినిపించాలని ఆదేశించింది. ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ విషయంలో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. ఈ కేసుకు సంబంధించి తుది విచారణ ఏప్రిల్ 10న ఎన్‌సీఎల్‌ఏటీ చేపడుతుందని, ఈ దశలో జోక్యం చేసుకోవడంలో కారణం లేదని కోర్టు అభిప్రాయపడింది. ఇదే సమయంలో ఈ విషయాన్ని ఔట్–ఆఫ్–టర్న్ పద్ధతిలో విచారించాలని కోర్టు ట్రిబ్యునల్‌కు సూచించింది. ఒక రోజులో వాదనలు పూర్తవకపోతే, విచారణను తర్వాతి పనిరోజు కొనసాగించాలని కోర్టు తెలిపింది.(




# హార్మూజ్ సంక్షోభంతో భారీగా



## చమురు ధరలు పెంచిన సౌదీ అరేబియా

హార్మూజ్ జలసంధిలో నెలకొన్న అంతరాయాలు ప్రపంచ ఇంధన మార్కెట్లపై తీవ్రంగా ప్రభావితం చూపుతున్నాయి. ఈ నేపథ్యంలో సౌదీ అరేబియా ఆసియా రిఫైనరీలకు ముడి చమురు ధరను రికార్డు స్థాయికి పెంచిందని బ్లూమ్‌బెర్గ్ నివేదిక వెల్లడించింది. హార్మూజ్ జలసంధిపై ఇరాన్ ఆంక్షలు, అదనపు సుంకాలు వసూలు చేస్తుండటంతో మే నెలకు సంబంధించిన బెంచ్‌మార్క్ ధర కంటే అరబ్ లైట్ క్రూడ్ ఆయిల్‌ను సౌదీ ఆరామ్‌కో 19.50 డాలర్లు ఎక్కువకు విక్రయిస్తున్నట్టు బ్లూమ్‌బెర్గ్ తెలిపింది. ఇప్పటికే అమెరికా–ఇరాన్ యుద్ధం కారణంగా హార్మూజ్ జలసంధి మూతబడటంతో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు భారీగా పెరిగాయి. అయితే, ఈ ఉద్రిక్త పరిస్థితులు ఎక్కువ కాలం కొనసాగే అవకాశాలున్నాయనే సందేహాలతో సౌదీ ఆరామ్‌కో ధరలు పెంచినట్టు బ్లూమ్‌బర్గ్ స్పష్టం చేసింది. అయితే, మార్కెట్ వర్గాలు మాత్రం సౌదీ 40 డాలర్ల వరకు పెంచుతుందని భావించినప్పటికీ, అనుకున్న దానికంటే తక్కువ పెంచింది. కానీ, 19.50 డాలర్ల పెంపు కూడా చారిత్రాత్మక రికార్డు అని వారు పేర్కొన్నారు.

## ట్రంప్ డెడ్‌లైన్ వేళ.. నష్టాల్లో దేశీయ మార్కెట్ సూచీలు




దేశీయ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలు మన సూచీలపై ప్రభావం చూపిస్తున్నాయి. ఉదయం 9.24 గంటల సమయంలో సెన్సెక్స్ 529 పాయింట్లు కోల్పోయి, 73,576 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 155 పాయింట్లు నష్టపోయి, 22,813 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్ ఒక దశలో 700 పాయింట్లకు పైగా కుంగింది. నిఫ్టీ సూచీలో హిందాల్కో, ఓఎన్‌జీసీ, విప్రో, కోల్ ఇండియా, బజాజ్ ఫైనాన్స్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్, మ్యాక్స్ హెల్త్‌కేర్, ఎటర్నల్, ఐషర్ మోటార్స్, ఎంఅండ్ఎం స్టాక్స్ నష్టాల్లో ఉన్నాయి. హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరిచేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు విధించిన గడువుకు కొన్ని గంటలే మిగిలి ఉన్నవేళ.. పశ్చిమాసియా యుద్ధం ఏ క్షణాన ఏ మలుపు తీసుకుంటుందోనన్న తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఇరాన్‌ను ఒక్క రాత్రిలోనే మట్టుపెట్టగలమని ట్రంప్ పేర్కొనడంతో చమురు భయాలు మరోరోజు కొనసాగాయి. దాంతో ఒక బ్యారెల్ చమురు ధర 110 డాలర్ల పైనే కొనసాగుతోంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 93.07కి పడిపోయింది.

## యుద్ధ ప్రభావిత రంగాలకు మద్దతు ఇస్తాం



పశ్చిమాసియా సంక్షోభంతో, దేశీయంగా ప్రభావితమైన రంగాలకు మద్దతు ఇవ్వడానికి, మూలధన వ్యయాల్ని పెంచడానికి ప్రభుత్వానికి తగినంత ద్రవ్యపరమైన వెసులుబాటు ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం వెల్లడించారు. యుద్ధం వల్ల తలెత్తుతున్న పరిస్థితిని ఎదుర్కోవడానికి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వడ్డీ రేట్లు మరింత తగ్గించేందుకు వీలుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆర్థిక వ్యవస్థ దెబ్బతినకుండా మెరుగైన విధానాలు అనుసరించిన ఫలితం ఇప్పుడు కలిసొస్తోందని పేర్కొన్నారు. అధిక అప్పులు, భారీ ద్రవ్యలోటు కలిగిన అనేక దేశాలు ప్రస్తుత సంక్షోభ సమయంలో ఇబ్బంది పడుతున్నాయని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీ (ఎన్ఐపీఎఫ్‌పీ) కార్యక్రమంలో మంత్రి వివరించారు. దశాబ్ద కాలంగా ద్రవ్య క్రమశిక్షణ పాటించినందునే.. ముడిచమురు ధర 50% పెరిగినా, మన దేశంలో డీజిల్, పెట్రోల్ రిటెయిల్ ధరలు పెంచలేదని, కీలక పెట్రో ఉత్పత్తులకు, దేశీయ టారిఫ్ ప్రాంతంలో పని చేసే ప్రత్యేక ఆర్థిక మండళ్ల (ఎస్ఈజెడ్)కు నిర్దిష్ట మినహాయింపులు ఇచ్చినట్లు వివరించారు. మార్చి 26న పెట్రోల్, డీజిల్‌పై లీటరుకు రూ.10 చొప్పున ఎక్సైజ్ సుంకాన్ని ప్రభుత్వం తగ్గించడాన్నీ గుర్తు చేశారు. ఎగుమతులను నిరుత్సాహ పరచి, దేశీయంగా సరఫరాల్లో కొరత లేకుండా చూసేందుకు డీజిల్‌పై లీటరుకు రూ.21.50, విమాన ఇంధనం (ఏటీఎఫ్)పై లీటరుకు రూ.29.50 చొప్పున ఎగుమతి సుంకాన్ని విధించామన్నారు.

## ఎయిరిండియా సిఇఒ విల్సన్ రాజీనామా

ఎయిరిండియా సిఇఒ క్యాంప్‌బెల్ విల్సన్ రాజీనామా చేశారు. 2022 జనవరిలో టాటా గ్రూప్ ప్రభుత్వం నుండి ఎయిరిండియాను స్వాధీనం చేసుకుంది. 2022 మార్చిలో తలెత్తిన వివాదం నేపథ్యంలో, టర్కిష్ ఎయిర్‌లైన్స్ మాజీ చైర్మన్ ఇల్కర్ అయ్సి ఎయిరిండియా సిఇఒ పదవిని స్వీకరించేందుకు నిరాకరించడంతో అదే ఏడాది జులైలో విల్సన్ ఎయిరిండియా సిఇఒ, ఎండిగా నియమితులయ్యారు. విల్సన్ రాజీనామా చేయాలనే తన నిర్ణయాన్ని వ్యక్తం చేశారని, ఆ విషయాన్ని బోర్డుకు తెలిపారని, వెంటనే రాజీనామా చేశారని సంబంధిత వర్గాలు తెలిపాయి. విల్సన్ పదవీకాలం 2027తో ముగియనున్నప్పటికీ.. ముందుగానే ఆయన రాజీనామా చేశారని అన్నారు. ఎయిరిండియా అనుబంధ సంస్థ ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ మేనేజింగ్ డైరెక్టర్ అలోక్ సింగ్ తన పదవీకాలం పూర్తి కావడంతో వైదొలిగారు. దీంతో ఈ ఏడాది మార్చి 19 నుండి ఆ పదవి ఖాళీగానే ఉంది. గతేడాది జూన్12న లండన్ వెళ్తున్న ఎయిరిండియా విమానం అహ్మదాబాద్ నుండి బయలుదేరిన కొద్దిసేపటికే కూలిపోయిన సంగతి తెలిసిందే. 242 మంది ప్రయాణికుల్లో ఒకరు మినహా మిగిలిన వారంతా ఆ ప్రమాదంలో మరణించారు. ఈ ఘటనపై విల్సన్ తీవ్ర విమర్శలను ఎదుర్కొంటున్నారు.

## పిఎన్‌బి కస్టమర్లకు అలర్ట్.. ఈనెల 15 తర్వాత ఆ ఖాతాలు క్లోజ్!




పంజాబ్ నేషనల్ బ్యాంక్ కస్టమర్లకు బిగ్ అలర్ట్. మూడు సంవత్సరాలుగా ఎలాంటి ట్రాన్సాక్షన్స్ జరపని ఖాతాలు, జీరో బ్యాలెన్స్ ఉన్న అకౌంట్లను క్లోజ్ చేసేందుకు నిర్ణయం తీసుకుంది పంజాబ్ నేషనల్ బ్యాంక్. ఈ నెల 16వ తేదీ నుంచి ట్రాన్సాక్షన్ జరగని ఖాతాలను క్లోజ్ చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఖాతాలు ఇనాక్టివ్ గా ఉండటం వల్ల మోసాలు జరిగే ప్రమాదం పొంచి ఉందని ఈ సందర్భంగా వెల్లడించింది. ఒకవేళ వినియోగదారులు తమ అకౌంట్లు కొనసాగించాలని కుంటే ఈ నెల 15వ తేదీలోపు కేవైసీ అప్డేట్ చేసుకోవాలని సూచనలు చేసింది. దాంతో పాటు మనీ ట్రాన్జక్షన్స్ కూడా రెగ్యులర్ గా చేయాలని కోరింది.

పెన్ సత్తా
ఎడిటోరియల్

## కలవరం గురిచేస్తోన్న ఆకునూరి నివేదిక

ప్రతి ఊరికి ఒక గుడి ఉంటుందో లేదో కానీ బడి మాత్రం ఉంటుంది. బడి ప్రాధాన్యత అలాంటిది. ఒకవేళ ప్రభుత్వ పాఠశాల కానీ ప్రైవేటు పాఠశాల కానీ లేకపోయినా కనీసం ఆ ఊర్లో ఎవరో చదువుకున్న వ్యక్తి అయినా నలుగురిని కూర్చోబెట్టుకుని ఏదో నేర్పుతుంటాడు. చదువుకు అనాది నుండి అదే ప్రాముఖ్యత. ఎవరైనా తాము చదివిన బడిని, పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను అంత తొందరగా మరువలేరు. బడి పట్ల అభిమానం, గురువుల పట్ల గౌరవం ఏనాడు తరగవు. బడితో ఉండే అనుబంధం చిరకాలం నిలుస్తుంది. చిన్ననాటి బడి గురువులు కనపడగానే సహజంగానే మనసు గతం లోతుల్లోకి వెళ్లిపోతుంది. మన తెలంగాణ విద్యా కమిషన్ ఊళ్ళలోని పాఠశాలలను విలీనం చేసి ప్రతి మండలంలో విద్యార్థుల సంఖ్యను బట్టి మూడు లేదా నాలుగు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను ఏర్పాటు చేయమని సిఫార్సు చేయగా రాష్ట్ర ప్రభుత్వం అందుకు అంగీకరించి నిధులు కేటాయించి రంగంలోనికి దిగుతున్నది. మనం చిన్నతనంలో చదువుకున్న ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత, సెకండరీ పాఠశాలలన్నీ కలిసిపోయి ఒకే పాఠశాలగా ఇంటర్మీడియట్‌వరకు నడుస్తాయట. వివిధ యాజమాన్యాలతో నేడు నడుస్తున్న 28 రకాల పాఠశాలలన్నీ మాయమై మూడు లేదా నాలుగు రకాలు మాత్రమే మనకు కనబడతాయి. అంతేకాదు ప్రభుత్వ ఉపాధ్యాయులు కూడా క్రమంగా తగ్గిపోయి కాలక్రమంలో కాంట్రాక్టు టీచర్లే ఈ పబ్లిక్ స్కూల్స్‌లో పాఠాలు చెప్తారు. జూనియర్ కళాశాలలు, ఇంటర్మీడియట్ బోర్డు కూడా రద్దు కాబోతున్నాయి. ఇంటర్ ప్రథమ సంవత్సరానికి వార్షిక పరీక్షలు కూడా ఉండవు. ఈ పెను మార్పులన్నీ విద్యా విధానాన్ని ఏం చేస్తాయో కానీ మొత్తం మీద ఒక గందరగోళ పరిస్థితి మాత్రం ప్రస్తుతం నెలకొని ఉంది. ఇంటర్మీడియట్ తర్వాత ఇంజినీరింగ్, అగ్రికల్చర్ బిఎస్‌సి, ఫార్మసీ లాంటి కోర్సులు చదవడానికి కూడా ప్రవేశ పరీక్షలు ఉండవు. కేవలం ఇంటర్‌లో మార్కుల ప్రాతిపదికన సీట్ల కేటాయింపు జరుగుతుంది. ఇక భవిష్యత్తులో గురుకులాల సంఖ్య పెరగబోదు. అవి అలాగే కొనసాగితే సంతోషించాల్సిన పరిస్థితి. తెలంగాణ విద్యా కమిషన్ ఆకునూరి మురళి అనే ఒక ఐఏఎస్ అధికారి నేతృత్వంలోని టీం రాష్ట్రంలోని 35 పాఠశాలలు తిరిగి తల్లిదండ్రులతో, విద్యార్థులతో సమావేశాలు జరిపి 54 సెమినార్లు నిర్వహించి ఐదు రాష్ట్రాలు, మూడు విదేశాలు పర్యటించి దాదాపు 18 నెలల కాలంలో ఇచ్చిన నివేదికలో 434 సిఫార్సులు చేసి విద్యావేత్తలను, ఉపాధ్యాయ సంఘాలను, ముఖ్యంగా విద్యాభిమానులను ఆశ్చర్యములోనేకాక ఆగ్రహానికి గురిచేసింది. ప్రభుత్వ విద్యను, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామని, ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు మంగళం పాడుతామని ప్రభుత్వం పదేపదే చెప్పడమే కానీ గత రెండున్నర ఏళ్లలో అందుకు చేసిందేమీ లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు లక్షల్లో తగ్గుతుండగా, ప్రైవేటు రంగంలోని బడులలో అవి అదే సంఖ్యలో పెరగడం గమనార్హం. గత పదిహేళ్లుగా ఎన్నో విజయాలు సాధించి ఉచిత, నాణ్యమైన విద్యను అందిస్తూ పివి నరసింహారావు ఆలోచనలకు, ఎన్‌టి రామారావు ఆశయాలకు అనుగుణంగా నడిచి ఐఐటి, మెడిసిన్ సీట్లు గణనీయంగా సాధిస్తూ ఇటు క్రీడారంగంలో కూడా దేశానికి అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించి పెట్టిన గురుకులాలకు నేడు ఆదరణ కరువై కునారిల్లుతున్నాయి.

ఆకునూరి కమిటీ నివేదిక విద్యారంగంలో కలకలాన్ని సృష్టించింది. ప్రభుత్వ రంగంలో నేటి వరకు పూర్వ ప్రాథమిక పాఠశాలలు లేవు. పల్లెల్లో అంగన్వాడీలు ఉన్నాయి. అన్ని పాఠశాలలనూ విలీనం చేస్తే పూర్వ ప్రాథమిక నుండి ఇంటర్మీడియట్ వరకు ఒకే క్యాంపస్‌లో నిర్వహించడం అనేక వయసుల వారు అంటే మూడేళ్ల నుండి 17 ఏళ్ల వరకు విద్యార్థులు ఒకే చోట విద్యాభ్యాసం చేయడం సబబేనా? ఆరోగ్యకర వాతావరణం సాధ్యమేనా? కేవలం భవనాలతో రంగులతో, హంగులతో నాణ్యమైన విద్య ఇవ్వగలరా? కార్పొరేట్ వ్యవస్థలో ఇరుకు గదులలో గాలి వెలుతురు లేకుండా క్రీడా మైదానం ఇతర కృత్యాలు లేకుండా ఫలితాలు రావడం లేదా? వాటిని మనం సమర్థించడం లేదు. కానీ నాణ్యత కోసం వేల కోట్ల రూపాయల ఖర్చు కంటే ఒక 1000 కోట్లు కేటాయించి ప్రభుత్వ పాఠశాలలన్నింటినీ బాగు చేయవచ్చు. బలోపేతం చేయడం అంటే విలీనం చేసి ఒకచోట విద్యాభ్యాసం ఏర్పాటు చేయడమేనా? గురువులకు జీతాలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని తగ్గించాలని, వారికి పదోన్నతులు వద్దని చెప్పడం ఒకరకంగా గురువులకు పంగనామాలు పెట్టడమే. సమాజానికి మార్గదర్శి అయిన గురువు ప్రాధాన్యతను తగ్గించి అవమానించడమే.

కాంట్రాక్టు టీచర్లు ఎంత సామర్థ్యం కలిగి ఉన్నా తక్కువ జీతానికి అభద్రతాభావంతో వారు పనిచేయడం కూడా అనుమానాస్పదమే. జాతీయస్థాయిలో అద్భుతాలు సృష్టిస్తున్న ఇంటర్మీడియట్ బోర్డును రద్దుచేసి పాఠశాల విద్యలో విలీనం చేయవలసిన అవసరం లేదు కదా! అంటే నూతన విద్యా విధానాన్ని మన ప్రభుత్వం అనుసరించబోతున్నదా? చిన్ననాటి నుండి ఆంగ్ల మాధ్యమం కూడా అర్థంలేని సిఫారసు. భావ నిర్మాణం మాతృభాషలోనే సాధ్యమని అనేక కమిటీలు విధానాలు ఘోషిస్తున్నాయి. పాఠశాలలో తప్ప మిగిలిన జీవితంలో మనం మాట్లాడేది మాతృభాష మాత్రమే. అంతేకాదు గిరిజన భాషలకు కూడా ముప్పు ఏర్పడవచ్చు. ఆంగ్ల మాధ్యమాన్ని 5 నుండి లేదా 8వ తరగతి నుండి ఐచ్ఛికం చేయవచ్చు. అసలు ఆంగ్ల మాధ్యమంలో బోధించే నైపుణ్యం గల ఉపాధ్యాయులు చాలినంత మంది ఉన్నారా? శిక్షణ ఇచ్చినంత మాత్రాన రోజుల్లోనే నైపుణ్యం వస్తుందా? ప్రతిరోజు విద్యార్థులు ప్రయాణం చేయడం రిస్క్‌తో కూడిన పని. 24 గంటలు క్యాంపస్‌లో ఉంటేనే ఊహించని ప్రమాదాలు జరుగుతున్నాయి. రెండు వేల పాఠశాలల నిర్మాణం ఎన్ని సంవత్సరాలకు జరిగేను? ఒకవేళ ప్రభుత్వాలు మారితే ఈ విధానం ఈ బడులు నిలిచేనా? రూ. 20 వేల కోట్లతో నిర్మించే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఎవరికోసం? ఈ విలీనం విద్యా వికాసానికా లేక విధ్వంసానికా అనేది విద్యావేత్తలు ముఖ్యంగా ఉపాధ్యాయుల సందేహం. గిరిజన బిడ్డల భవితవ్యం ఏమిటి? ఏం కాబోతున్నది? గ్రామీణ నిరుపేదలు చదువుకు మరింత దూరం అవుతారా అనే ఆందోళన ప్రజల్లో ఉంది. విద్యకు 18 శాతం బడ్జెట్ కేటాయింపు చేయాలన్న సిఫార్సు అందరికీ ఆమోదయోగ్యమే కానీ ప్రభుత్వానికి అది ఆచరణ సాధ్యం కాదు. అందుకే 2026- 27 బడ్జెట్లో 8.2% కేటాయించి తన ఉద్దేశాన్ని చాటిచెప్పింది.కమిషన్ ఆలోచనలు ఆకాశంలో ఉండగా ప్రభుత్వ చేతలు పాతాళంలో ఉన్నాయి. విద్యార్థుల ఆశలు, తల్లిదండ్రుల ఆకాంక్షలు ఉపాధ్యాయుల భవిష్యత్తు త్రిశంకు స్వర్గంలో వేలాడుతున్నాయి. రాబోయే రోజుల్లో ఉపాధ్యాయుల కంటే బోధనేతర సిబ్బందికే ఎక్కువ జీతాలు సిఫార్సు చేయడం ద్వారా ఈ కమిషన్ ఉపాధ్యాయుల శ్రమ దోపిడీకి ఎర్రతివాచీ పరిచినట్లుగానే భావించాలి. మానవ వనరుల అభివృద్ధి జరగాలంటే ఉపాధ్యాయులకు సంతృప్తికరమైన వేతనాలు ఉండాలి. అనేక దేశాల్లో ఉపాధ్యాయుల వేతనాలు అత్యధికంగా ఉన్నాయి. కానీ కమిషన్ వాటిని పరిశీలనలోనికి తీసుకోలేదు. తన పరిధి దాటి కమిషన్ వేతనాల గురించి వ్యాఖ్యానించడం అభ్యంతరకరం. ఉపాధ్యాయ శిక్షణలను మరింత పక్కాగా నడిపించాలి అనేది ఒప్పుకోదగిన అంశం. ఇంటర్ తర్వాత వృత్తి విద్యా కోర్సులకు ప్రవేశ పరీక్ష వద్దు అని చెప్పడం ప్రైవేటు రంగానికి మార్గం మరింత సుగమం చేస్తున్నది. ఇంతకాలంగా వృత్తి విద్యా కోర్సులు చదవడానికి పేద విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంతో లబ్ధి పొందుతున్నారు. ఇప్పుడు ఆ పథకాన్ని తీసివేయాలని చెప్పడం పేద విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు దూరం చేయడమే. డిగ్రీ గురుకులాలను రద్దు చేయాలనడం సంక్షేమ విద్యార్థుల ఉన్నత విద్య ఆశయాలకు అడ్డుకట్ట వేయడమే. ప్రజలకు, వారి నివాసాలకు విద్యాలయాలు అందుబాటులో ఉండాలనే ప్రాథమిక సూత్రాన్ని కమిషన్ ఉల్లంఘించినట్లు స్పష్టం అవుతున్నది. అంటే కమిషన్ సభ్యులు యుజిసి నిబంధనలు అధిగమించి ప్రామాణికంగా ఉన్న కొఠారి కమిషన్ సూత్రాలను పక్కనపెట్టి విద్యా హక్కు చట్టాన్ని పరిగణనలోనికి తీసుకోకుండా నివేదిక తయారు చేశారా అనే ప్రశ్న ఉదయిస్తున్నది. 350 పేజీల నివేదిక ఇన్ని ప్రశ్నలకు అనుమానాలకు తావు ఇచ్చే రీతిలో తయారు చేశారు. దీనివల్ల మరిన్ని సమస్యలు ఉత్పన్నం కాబోతున్నాయి. ఆలోచనల స్థాయిలోనే ఇన్ని సమస్యలు ఉండగా, అమలులో ఇంకెన్ని సమస్యలు రాబోతున్నాయో? ఉపాధ్యాయ సంఘాలను వారి సలహాలను పరిగణనలోనికి తీసుకోకుండా ఈ నివేదిక తయారైందని సంఘాల ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. మొత్తంగా అనేక అనుమానాలకు ఆలవాలమైన ఈ నివేదిక ఉపాధ్యాయులను సంతృప్తి పరచగలదా? తల్లిదండ్రుల ఆకాంక్షలకు, విద్యార్థుల ఆశలకు రూపు ఇవ్వగలదా? కాలమే సమాధానం చెప్పాలి.

# చికెన్‌లో నిమ్మరసం పిండుకుంటే..



చికెన్‌లో నిమ్మరసం పిండుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై చాలామందికి అనుమానాలున్నాయి. అయితే నిపుణుల అభిప్రాయం ప్రకారం.. చికెన్‌లో నిమ్మరసం కలుపుకోవడం ఆరోగ్యానికి మంచిది. నిమ్మలోని ఆమ్లత్వం చికెన్‌లోని ప్రొటీన్లను విచ్ఛిన్నం చేసి మాంసాన్ని మరింత మృదువుగా చేస్తుంది. సిట్రిక్ యాసిడ్ వల్ల ప్రొటీన్లు చిన్న కణాలుగా విడిపోయి, చికెన్ త్వరగా జీర్ణం అవ్వడానికి తోడ్పడుతుంది. చికెన్.. అనగానే.. నాన్‌వెజ్ ప్రియులు లొట్టలేసుకుంటూ మరి తింటారు.. చికెన్ లో ప్రొటీన్ తోపాటు ఎన్నో పోషకాలు దాగున్నాయి. అయితే.. చికెన్ కాంబినేషన్ విషయంలో జాగ్రత్తగా ఉండాలంటూ డైటీషియన్లు తరచూ హెచ్చరిస్తుంటారు. కోడి మాంసంతో కలిపి కొన్ని పదార్థాలను తినకూడదని.. దీనివల్ల అనారోగ్య సమస్యలు తలెత్తవచ్చని పేర్కొంటున్నారు. అయితే.. చికెన్‌లో నిమ్మకాయ రసం పిండుకోవచ్చా లేదా అనే అనుమానం చాలామందిలో ఉంటుంది. చికెన్‌ను వండే ముందు మసాలాలు కలిపేటప్పుడు లేదా వండిన తర్వాత తినే సమయంలో నిమ్మరసాన్ని తరచుగా వాడుతుంటారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, చికెన్‌లో నిమ్మరసం పిండుకోవడం ఆరోగ్యానికి మంచిదే కాకుండా, అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ముఖ్యంగా, చికెన్‌లో నిమ్మరసం కలుపుకోవడం వల్ల అందులోని ఆమ్లత్వం ప్రొటీన్లను విచ్ఛిన్నం చేస్తుంది. నిమ్మలోని సిట్రిక్ యాసిడ్ కారణంగా ప్రొటీన్లు చిన్న చిన్న కణాలుగా విడిపోవడంతో, చికెన్ మరింత మృదువుగా తయారవుతుంది. ఇది ఆహారం తీసుకున్న తర్వాత చికెన్ త్వరగా జీర్ణం అవ్వడానికి గణనీయంగా ఉపయోగపడుతుంది. చికెన్ తినేటప్పుడు కొందరు జీర్ణ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటుంటారు. నిమ్మరసం పిండుకొని తినడం వల్ల ఈ సమస్యల నుంచి బయటపడవచ్చు. కొంతమంది చికెన్‌ను స్కిన్‌తో సహా తినడానికి ఇష్టపడతారు. అలాంటి వారికి కూడా నిమ్మరసం ప్రయోజనకరంగా ఉంటుంది. చికెన్ స్కిన్ నుంచి వచ్చే కొవ్వును సమతుల్యం చేయడంలో నిమ్మరసం సహాయపడుతుంది, తద్వారా శరీరంలో కొలెస్ట్రాల్ పెరగకుండా నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అదనంగా, చికెన్‌ను వండే ముందు మేరినేట్ చేసేటప్పుడు నిమ్మరసం కలుపుతారు. ఇది చికెన్ సరిగ్గా ఉడకడానికి దోహదపడుతుంది. నిమ్మలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుందనే విషయం అందరికీ తెలిసిందే. ఈ విటమిన్ సి, ఆహారం నుండి ఐరన్‌ను గ్రహించడానికి శరీరానికి అత్యవసరం. చికెన్‌లో లీన్ ప్రొటీన్, విటమిన్స్ బీ6, బీ12, ఐరన్ వంటి ఖనిజాలు ఉంటాయి. కాల్షియం కూడా చికెన్‌లో ఉంటుంది. వీటిని శరీరం సమర్థవంతంగా గ్రహించడానికి విటమిన్ సి అవసరం. అందువల్ల, చికెన్‌లో నిమ్మరసం కలుపుకోవడం వల్ల పోషక విలువలు మరింత పెరుగుతాయి. మొత్తంగా చూస్తే, చికెన్‌లో నిమ్మరసం కలుపుకోవడం వల్ల ఎలాంటి ప్రతికూల ప్రభావాలు ఉండవని, బదులుగా మాంసం మృదువుగా మారడం, జీర్ణక్రియ మెరుగుపడటం, కొలెస్ట్రాల్ నియంత్రణ, పోషకాల శోషణ పెరగడం వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలే కలుగుతాయని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

# సవాళ్లను ఎదుర్కొంటేనే విజయం?



ప్రతిరోజూ ఉదయం నిద్రలేవగానే ఆ రోజు పూర్తి చేయాల్సిన పనుల గురించి మన మెదడు ఒక ప్రణాళికను సిద్ధం చేసుకుంటుంది. లక్ష్యం చిన్నదైనా పెద్దదైనా ఒకసారి నిర్ణయం తీసుకున్న తర్వాత విజయం లభించే వరకు అదే ఉత్సాహాన్ని, పట్టుదలను కొనసాగించడం చాలా ముఖ్యం. అప్పుడే మనం అనుకున్న గమ్యాన్ని చేరుకోగలం. జీవితంలో అడ్డంకులు ఎదురవ్వడం సహజం, మనం ఒకటి తలిస్తే దైవం మరొకటి తలచినట్లు పరిస్థితులు తారుమారు కావచ్చు. అటువంటి సమయాల్లో నిరాశ చెందకుండా పట్టుదలతో పోరాడి చిన్న అవకాశాన్ని కూడా వదులుకోకుండా ముందుకు సాగాలి. ఓటమి అంచుల్లో ఉన్నప్పుడు కూడా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తే విజయం మన సొంతం అవుతుంది. జీవితంలో విజయం సాధించాలంటే కేవలం కలలు కనడం సరిపోదు, వాటిని నిజం చేసుకునే క్రమంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలి. ఒక్కోసారి పరిస్థితులు అనుకూలించక అలసట కలగవచ్చు, కానీ ఆ సమయంలోనే మనలోని అంతర్గత శక్తిని బయటకు తీయాలి. గోమతి అనే మహిళ జీవితంలో జరిగిన సంఘటన దీనికి చక్కని ఉదాహరణగా నిలుస్తుంది.

ఆమె 1979లో మదురై కామరాజ్ యూనివర్సిటీలో డిగ్రీలో చేరారు. ఉత్సాహంగా చదువు మొదలుపెట్టిన కొద్ది రోజులకే అనారోగ్య సమస్యల వల్ల చదువు ఆపేయాల్సి వచ్చింది. ఒక ఏడాది వృథా అయిందని బాధపడుతున్న సమయంలో, యూనివర్సిటీ నుండి పొరపాటున వచ్చిన ఒక పరీక్షా దరఖాస్తు ఆమె జీవితాన్ని మార్చేసింది. ఆ అవకాశాన్ని వదులుకోకుండా భర్త అనుమతితో కేవలం మూడు నెలల కఠోర శ్రమతో పరీక్షలు రాసి విజయం సాధించారు. ఫలితంగా ఆమె అనుకున్నట్లుగానే పట్టభద్రురాలిగా గుర్తింపు పొందారు. మనకు ఎటువంటి ప్రతిభ లేదని చాలామంది ఫిర్యాదు చేస్తుంటారు, కానీ ప్రతి మనిషిలోనూ ఒక ప్రత్యేకమైన ప్రతిభ దాగి ఉంటుంది. దానిని గుర్తించి అంకితభావంతో కృషి చేస్తే లక్ష్యం మన చెంతకు చేరుతుంది. ఏదైనా పనిని ప్రారంభంలో కష్టంగా అనిపించినా ఇష్టంతో చేయడం మొదలుపెడితే అందులో వేగంగా పురోగతి సాధించవచ్చు. లక్ష్య సాధనలో సమయం చాలా విలువైనది, అన్ని పనులను మనమే చేయాలని అనుకోకుండా బాధ్యతలను పంచుకోవడం వల్ల సమయం ఆదా అవుతుంది. జీవిత ప్రయాణంలో మనం తప్పుడు మార్గంలో వెళ్తున్నామని తెలిసిన వెంటనే సరిదిద్దుకోవాలి. తప్పుడు బస్సు ఎక్కామని తెలిసినప్పుడు తదుపరి స్టాప్‌లోనే దిగిపోవడం తెలివైన పని, లేదంటే మరింత సమయం వృథా అవుతుంది. అలాగే శారీరక దృఢత్వం కోరుకునే వారు బ్రహ్మ ముహూర్తంలో నిద్రలేచి నడకను అలవాటు చేసుకోవాలి. అది ఇంటిని శుభ్రం చేయడం వంటి చిన్న పని అయినా, ఇల్లు కట్టడం వంటి పెద్ద పని అయినా ఏకాగ్రతతో చేస్తే విజయం లభిస్తుంది. మీ లక్ష్యంపై దృష్టి సారించి ప్రపంచాన్ని జయించండి. నిరంతర కృషి, సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవడమే మిమ్మల్ని ఉన్నత స్థానంలో నిలబెడతాయి. మీ ప్రతిభను నమ్మి ఇష్టంతో పని చేయండి, విజయం మీ ముంగిట ఉంటుంది.

# జీన్స్‌ను ఎన్ని రోజులకోసారి ఉతకాలి



జీన్స్ ఒక స్టైలిష్, సౌకర్యవంతమైన వస్త్రం. పురుషులు, మహిళలూ.. చిన్నా పెద్దా అంతా జీన్స్ ను ఇష్టంగా ధరిస్తారు.. అయితే, వాటిని ఎప్పుడు ఉతకాలో చాలా మందికి గందరగోళంగా ఉంటుంది. జీన్స్.. జీన్స్.. జీన్స్.. చిన్నా పెద్దా అందరూ ఇష్టపడే.. స్టైలిష్, సౌకర్యవంతమైన వస్త్రం.. ఈ రోజుల్లో జీన్స్ కేవలం ఒక దుస్తువు మాత్రమే కాకుండా.. అవి ప్రతి ఒక్కరి దైనందిన జీవనశైలిలో ఒక అంతర్భాగంగా మారాయి. కాలేజీ అయినా, ఆఫీసు అయినా, లేదా సాధారణంగా బయటకు వెళ్ళినా, సరిగ్గా సరిపోయే ఒక జీన్స్ ప్యాంటు ప్రతి సందర్భంలోనూ స్టైల్, సౌకర్యం రెండింటినీ అందిస్తుంది. కానీ వాటిని తరచుగా లేదా తప్పుగా ఉతకడం అందరూ చేసే సాధారణ పొరపాటు.. ఇలా చేయడం వల్ల జీన్స్ దుస్తులు ముందుగానే చినిగిపోతాయి.. లేదా రంగు మారి పాలిపోయి కనిపిస్తుంది. చాలా మంది జీన్స్ వేసుకున్న ప్రతిసారీ ఉతకాలని అనుకుంటారు.. మరికొందరు వారాలు లేదా నెలల తరబడి వాటిని ఉతకకుండా ఉంటారు. నిజం ఏమిటంటే, జీన్స్ మన్నిక, ఫిట్, రంగును కాపాడుకోవడానికి వాటిని సరైన పద్ధతిలో జాగ్రత్తగా చూసుకోవడం, సరైన సమయంలో ఉతకడం చాలా కీలకం.. జీన్స్ ఇతర దుస్తుల కంటే చాలా దృఢంగా ఉంటాయి.. కానీ అంతమాత్రాన వాటిని ఎలా పడితే అలా ఉతకకూడదు. పదేపదే ఉతకడం వల్ల రంగు వెలిసిపోవడం, బట్ట వదులుగా మారడం, సరిగ్గా సరిపోకపోవడం జరగవచ్చు. నిజానికి, జీన్స్‌ను ఎప్పుడు ఉతకాలి అనేది.. మీరు వాటిని ఎంత తరచుగా ధరిస్తారు, వాతావరణం, మీరు వాటిని ఎంతగా వాడుతున్నారు వంటి అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. ఈ విషయంలో చాలా మంది ఫ్యాషన్ నిపుణులకు భిన్నమైన అభిప్రాయాలు ఉన్నప్పటికీ, బ్రిటిష్ ఫ్యాషన్ డిజైనర్, వ్యాపారవేత్త టాన్ ఫ్రాన్స్ ఒక ఇంటర్వ్యూలో తాను తన జీన్స్‌ను 20 సార్లు ధరించిన తర్వాత ఉతుకుతానని పేర్కొన్నారు. సాధారణంగా, జీన్స్‌ను 10 నుండి 12 సార్లు ధరించిన తర్వాత ఉతకాలి. అయితే, మేము ఇప్పటికే చెప్పినట్లుగా, మీరు జీన్స్ ధరించే కాలం కూడా ముఖ్యమైనదే. మీరు చాలా వేడిగా లేదా చెమట ఎక్కువగాఉ

ఉండే ప్రాంతంలో ఉన్నట్లయితే, వాటిని 2 నుండి 3 సార్లు ధరించిన తర్వాత ఉతకడం ఉత్తమం. శీతాకాలంలో, మీరు జీన్స్‌ను 7 నుండి 8 సార్లు ధరించిన తర్వాత ఉతకవచ్చు. తరచుగా ఉతకడం వల్ల రంగు వెలిసిపోవడానికి, బట్ట వదులుగా మారడానికి కారణమవుతుందని గుర్తుంచుకోండి.. కాబట్టి అవసరమైనప్పుడు మాత్రమే వాటిని ఉతకడం ఉత్తమం.

# కుర్రాళ్లు కుమ్మేశారు.. రాజస్థాన్ హ్యాట్రిక్ విజయం

## రెచ్చిపోయిన యశస్వి, వైభవ్

## వర్ష ప్రభావిత మ్యాచ్‌లో ముంబయి చిత్తు





గువాహటి: సూపర్ ఫామ్‌లో ఉన్న యువ ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (77 నాటౌట్; 32 బంతుల్లో 10ఐ4, 4ఐ6), వైభవ్ సూర్యవంశీ (39; 14 బంతుల్లో 1ఐ4, 5ఐ6) రాజస్థాన్ రాయల్స్‌కు మరో విజయాన్నందించారు. వర్షం వల్ల మంగళవారం 11 ఓవర్లకు కుదించిన మ్యాచ్‌లో ఆ జట్టు 27 పరుగుల తేడాతో ముంబయి ఇండియన్స్‌ను ఓడించింది. మొదట యశస్వి, వైభవ్‌ల మెరుపులతో రాజస్థాన్ 3 వికెట్లకు 150 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఛేదనలో ముంబయి 9 వికెట్లకు 123 పరుగులే చేసింది. ఆ జట్టు ఏ దశలోనూ లక్ష్యం దిశగా సాగలేదు. తొలి ఓవర్లోనే రికెల్టన్ (8)ను ఔట్ చేసిన ఆర్చర్ రాయల్స్‌కు శుభారంభాన్నందించగా.. బర్గర్ బౌలింగ్‌లో సూర్యకుమార్ (6), సందీప్ శర్మ బౌలింగ్‌లో రోహిత్ శర్మ (5) ఔటైపోయారు. రవి బిష్ణోయ్ (2/25) ఒకే ఓవర్లో.. హార్దిక్ పాండ్య (9), తిలక్ వర్మ (14)లను ఔట్ చేసి ముంబయి ఓటమిని ఖాయం చేశాడు. తర్వాత షెర్ఫానీ రూథర్‌ఫర్డ్ (25; 8 బంతుల్లో 2ఐ4, 2ఐ6), నమన్ ధీర్ (25; 13 బంతుల్లో 3ఐ4, 1ఐ6)ల పోరాటం ఓటమి అంతరాన్ని తగ్గించడానికే ఉపయోగపడింది. తొలి బంతి నుంచే విధ్వంసం..: మొదట టాస్ గెలిచిన ముంబయి ఫీల్డింగ్ ఎంచుకోగా.. యశస్వి, వైభవ్‌ల మెరుపులతో రాజస్థాన్ ఇన్నింగ్స్ రాకెట్ వేగంతో దూసుకెళ్లింది. వీరి ధాటికి బుమ్రా, బౌల్ట్ లాంటి బౌలర్లూ నిలవలేకపోయారు. మధ్యలో వికెట్లు పడి, పరుగులు కట్టడి చేయబట్టి సరిపోయింది కానీ.. లేదంటే స్కోరు ఎక్కడికో వెళ్లిపోయేదే. తొలి వికెట్‌కు యశస్వి, సూర్యవంశీ 5 ఓవర్లలోనే 80 పరుగులు జోడించడం విశేషం. దీపక్ చాహర్ వేసిన తొలి ఓవర్లో యశస్వి.. ముంబయికి చుక్కలు చూపించాడు. మొదటి మూడు బంతులకు 4, 6, 4 బాదిన యశస్వి.. ఒక బంతి విరామం ఇచ్చి.. ఇంకో రెండు ఫోర్లు కొట్టాడు. తొలి ఓవర్లోనే 22 పరుగులతో రాయల్స్‌కు అదిరే ఆరంభం దక్కింది. రెండో ఓవర్లో సూర్యవంశీ కొట్టిన రెండు సిక్సర్లు మ్యాచ్‌కే హైలైట్. అతను ఆ షాట్లు ఆడింది జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లో కావడం విశేషం. అతను కళ్లు చెదిరే రీతిలో మిడాన్‌లో, డీప్ స్క్వేర్ లెగ్‌లో బంతులను స్టాండ్స్‌లోకి పంపించాడు. మూడో ఓవర్ వేసిన బౌల్ట్‌కూ శిక్ష తప్పలేదు. తొలి రెండు బంతులకు జైస్వాల్ సిక్సర్ బాదితే.. నాలుగో బంతికి సూర్యవంశీ సిక్స్ అందుకున్నాడు. కేవలం 3 ఓవర్లలోనే 58 పరుగులు పిండేసుకుంది రాయల్స్.

అయితే నాలుగో ఓవర్లో హార్దిక్ 4 పరుగులే ఇచ్చాడు ముంబయి కెప్టెన్. శార్దూల్ వేసిన అయిదో ఓవర్లో సూర్యవంశీ రెండు సిక్సర్లు, ఒక ఫోర్‌తో చెలరేగిపోయాడు. అయిదో బంతికి నేరుగా కళ్లు చెదిరే సిక్సర్ బాదిన అతను.. చివరి బంతికి కవర్స్‌లో అద్భుతమైన షాట్ ఆడాడు కానీ, బౌండరీ వద్ద పొంచి ఉన్న తిలక్‌కు దొరికిపోయాడు. దీంతో రాజస్థాన్ జోరుకు బ్రేక్ పడింది. ఫామ్‌లో ఉన్న జురెల్ (2)ను తర్వాతి ఓవర్లో ఘజన్‌ఫర్ వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. వైభవ్ ఔటయ్యాక స్కోరు వేగం తగ్గింది. తర్వాతి 3 ఓవర్లలో 30 పరుగులు వచ్చాయి. పరాగ్ (20; 10 బంతుల్లో 1ఐ4, 2ఐ6) ఉన్నంతసేపు ధాటిగానే ఆడాడు. అతడి తర్వాత వచ్చిన హెట్‌మయర్ (6 నాటౌట్) షాట్లు ఆడలేకపోయాడు. యశస్వి ఆఖర్లో సిక్సర్లు కొట్టలేకపోయినా.. కొన్ని చూడముచ్చటైన ఫోర్లతో స్కోరును 150కి చేర్చాడు.

**రాజస్థాన్ ఇన్నింగ్స్:** యశస్వి నాటౌట్ 77; వైభవ్ (సి) తిలక్ (బి) శార్దూల్ 39; జురెల్ ఎల్బీ (బి) ఘజన్‌ఫర్ 2; పరాగ్ (సి) తిలక్ (బి) ఘజన్‌ఫర్ 20; హెట్‌మయర్ నాటౌట్ 6; ఎక్స్‌ట్రాలు 6 మొత్తం: (11 ఓవర్లలో 3 వికెట్లకు) 150; వికెట్ల పతనం: 1-80, 2-84, 3-121; బౌలింగ్: దీపక్ 1-0-22-0; బుమ్రా 3-0-32-0; బౌల్ట్ 1-0-22-0; హార్దిక్ 2-0-17-0; శార్దూల్ 2-0-36-1; ఘజన్‌ఫర్ 2-0-21-2

**ముంబయి ఇన్నింగ్స్:** రికెల్టన్ (సి) జురెల్ (బి) ఆర్చర్ 8; రోహిత్ ఎల్బీ (బి) సందీప్ శర్మ 5; సూర్యకుమార్ (సి) ఆర్చర్ (బి) బర్గర్ 6; తిలక్ వర్మ (సి) హెట్‌మయర్ (బి) బిష్ణోయ్ 14; హార్దిక్ (సి) జైస్వాల్ (బి) బిష్ణోయ్ 9; నమన్ ధీర్ (సి) బిష్ణోయ్ (బి) బర్గర్ 25; రూథర్‌ఫర్డ్ (సి) సందీప్ శర్మ (బి) తుషార్ 25; శార్దూల్ (సి) జురెల్ (బి) సందీప్ శర్మ 8; దీపక్ చాహర్ నాటౌట్ 6; బౌల్ట్ రనౌట్ 1; బుమ్రా నాటౌట్ 5; ఎక్స్‌ట్రాలు 11 మొత్తం: (11 ఓవర్లలో 9 వికెట్లకు) 123; వికెట్ల పతనం: 1-10, 2-20, 3-22, 4-41, 5-46, 6-93, 7-103, 8-111, 9-116; బౌలింగ్: ఆర్చర్ 2-0-17-1; బర్గర్ 2-0-21-2; సందీప్ శర్మ 3-0-26-2; తుషార్ దేశ్‌పాండే 2-0-29-1; రవి బిష్ణోయ్ 2-0-25-2

# డేవిడ్ వార్నర్ అరెస్టు



సిడ్నీ: ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ డేవిడ్ వార్నర్ చిక్కుల్లో పడ్డాడు. మద్యం సేవించి వాహనం నడిపినందుకు పోలీసులు అతడిని అరెస్టు చేశారు. మంగళవారం మారూబ్రా ప్రాంతంలో నిర్వహించిన తనిఖీల్లో 39 ఏళ్ల వార్నర్ పట్టుబడినట్లు సమాచారం. పోలీసుల కథనం ప్రకారం.. మలబార్ రోడ్డులోని తనిఖీ ప్రాంతానికి కొంత దూరంలోనే వార్నర్ తన వాహనాన్ని నిలిపాడు. అనుమానం వచ్చిన పోలీసులు అక్కడికి చేరుకుని వార్నర్‌కు శ్వాస పరీక్ష నిర్వహించగా పాజిటివ్‌గా తేలాడు. వెంటనే అతడిని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించి మరోసారి పరీక్షించగా..

రక్తంలో మద్యం మోతాదు 0.104గా నమోదైంది. చట్టబద్ధంగా అనుమతించిన పరిమితి కంటే ఇది రెట్టింపు కావడం గమనార్హం. అనంతరం వార్నర్‌ను పోలీసులు విడుదల చేసినప్పటికీ వచ్చేనెలలో అతను కోర్టుకు హాజరుకావాల్సి ఉంటుంది. ప్రస్తుతం పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్)లో కరాచి కింగ్స్‌కు వార్నర్ ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఈనెల 9న పెషావర్ జల్మీతో మ్యాచ్‌కు ముందు ఏడు రోజుల విరామం దొరకడంతో.. వ్యక్తిగత పర్యటన కోసం అతను సిడ్నీకి వచ్చాడు. అయితే ఈ చట్టపరమైన చర్యలు వార్నర్ తిరిగి పాకిస్థాన్‌కు వెళ్లి పీఎస్ఎల్‌లో పాల్గొనడానికి ఎలాంటి ఆటంకం కలిగించవని తెలుస్తోంది.

# ఆ విదేశీ ఆటగాళ్లపై చర్యలు తీసుకోవాలి: సునీల్ గావస్కర్



ముంబయి: ఐపీఎల్‌లో తమ పాత్రను పూర్తిగా పోషించని విదేశీ ఆటగాళ్లపై చర్యలు తీసుకోవాలని మాజీ కెప్టెన్ సునీల్ గావస్కర్ డిమాండ్ చేశాడు. పనిభారాన్ని దృష్టిలో ఉంచుకుని కేకేఆర్ ఆల్‌రౌండర్ కామరూన్ గ్రీన్ కేవలం బ్యాటింగ్‌కే పరిమితమవుతున్న నేపథ్యంలో అతడు ఈ వ్యాఖ్యలు చేశాడు. “ఒక మ్యాచ్‌లో ఓ బౌలర్ వేసేది నాలుగు ఓవర్లే. మరి వాళ్లు అలా చేయకుండా అడ్డుకుంటున్నదేంటి?” అని గావస్కర్ అన్నాడు. “ఒకవేళ ఆటగాడు ఫిట్‌గా లేకుంటే టోర్నీకి ముందే వైదొలగాలి. మరో ఆటగాణ్ని ఎంచుకునే అవకాశం ఫ్రాంఛైజీకి ఇవ్వాలి” అని చెప్పాడు. “బీసీసీఐ రంగంలోకి దిగాలి. తొలి మ్యాచ్ నుంచే అందుబాటులో లేని ఆటగాళ్ల విషయంలో అమలు చేస్తున్న నిబంధనల లాంటివే.. ఫిట్‌నెస్ పేరుతో మ్యాచ్‌లకు పూర్తిగా అందుబాటులో లేని ఆటగాళ్ల కోసం ప్రవేశపెట్టాలి” అని అన్నాడు. పూర్తి అంకితభావంతో ఆడే ఆటగాళ్లు ఫ్రాంఛైజీలకు కావాలని గావస్కర్ చెప్పాడు.

# తనకంటే ఐశ్వర్యారాయ్ గ్రేట్ అనేసిన అభిషేక్!



బాలీవుడ్ స్టార్ కపుల్ అభిషేక్ బచ్చన్ - ఐశ్వర్యరాయ్ వివాహ బంధం పై ఏదో వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతూనే ఉంటుంది. ఈనేపథ్యంలో తాజాగా ఓ మీట్ లో అభిషేక్ బచ్చన్ వైవాహిక జీవితంపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. తమ ఇద్దరి మధ్య బంధం అనేది కేవలం భార్యాభర్తల సంబంధం మాత్రమే కాదని అదోక పరిపూర్ణమైన భాగస్వామ్యం అని అభిప్రాయపడ్డారు. -తన తల్లి జయా బచ్చన్ పెళ్లి సమయానికి తండ్రి అమితాబ్ కంటే పెద్ద స్టార్ అని గుర్తు చేసుకున్నారు. అందుకే ఇంట్లో పురుషుడే ఆధిపత్యం చలాయించాలనే ధోరణిలో తాను పెరగలేదని చెప్పారు. ఐశ్వర్యతో తన ప్రయాణం గురించి మాట్లాడుతూ, - కెరీర్ ప్రారంభం నుండే ఆమె తనకు మంచి స్నేహితురాలని, ఆ స్నేహమే తమ మధ్య గౌరవాన్ని, అవగాహనను పెంచిందన్నారు. ఇద్దరి మధ్య కెరీర్ పరంగా ఎప్పుడూ పోటీ లేదని అభిషేక్ వెల్లడించారు. తనకంటే ఐశ్వర్య ఎక్కువ సక్సెస్ సాధించినా తాను ఎప్పుడూ అసూయ



పడలేదన్నారు. అది తమ మధ్య ఉన్న ఆరోగ్యకరమైన అవగాహనకు నిదర్శనమన్నారు. ఒకరి గెలుపును మరొకరు సెలబ్రేట్ చేసుకోవడమే తమ బంధంలోని గొప్పతనమని వివరించారు. ఈ విషయంలో తమ మధ్య ఎప్పుడూ చర్చలు కూడా జరగవని అదంతా చాలా సహజంగా సాగిపోతుందన్నారు. అయినా నా కంటే ఐశ్వర్యా రాయ్ గొప్పదనే చెబుతానన్నారు. వైవాహిక జీవితంలో పనులు పంచుకోవడం గురించి కూడా అభిషేక్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. -నేను ఆహారం తీసుకువస్తాను. నువ్వు ఇల్లు చూసుకో- అనే నిబంధనలు తమ మధ్య లేవన్నారు. ఏదైనా పనిని ఇద్దరం కలిసి ఆలోచించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఒకరినొకరు గౌరవించుకుంటూ ముందుకు సాగడమే తమ విజయ రహస్యంగా తెలిపారు. తన తండ్రి అమితాబ్ బచ్చన్ తనను లాంచ్ చేయలేదని, తన సొంత కష్టంతోనే ఈ స్థాయికి చేరానని, అదే ఆత్మవిశ్వాసం తన వ్యక్తిగత జీవితంలో కూడా ఉంటుందని పేర్కొన్నారు. దీంతో గత కొన్నాళ్లుగా వీరిద్దరూ విడిపోతున్నారంటూ వస్తోన్న పుకార్లకు అభిషేక్ మాటలు పరోక్షంగా చెక్ పెట్టినట్లు అయ్యింది. తమ వ్యక్తిగత జీవితాన్ని రహస్యంగా ఉంచడానికే ప్రాధాన్యత ఇస్తామని అవసరమైనప్పుడు మాత్రమే స్పందిస్తామని స్పష్టం చేశారు. ఐశ్వర్యరాయ్ - అభిషేక్ 2007లో వివాహం చేసుకోగా వీరికి ఆరాధ్య అనే కుమార్తె ఉన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం అభిషేక్ బచ్చన్ తన తదుపరి చిత్రం -కింగ్- షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఇందులో ఆయన షారుక్ ఖాన్‌తో కలిసి నటిస్తున్నారు. అలాగే కొత్త ప్రాజెక్ట్ లు కొన్ని లాక్ చేసారు. అయితే వాటి వివరాలు మాత్రం గోప్యంగా ఉంచారు.

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com